quicktodaynews.com
RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే
QUICK TODAY DAILY దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 234 | గురువారం, మే 16 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

**విలేకరులు కావలెను**

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.
తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476

## పంద్రాగస్టులోగా రుణమాఫీ చేసి
# తీరాల్సిందే

- అత్యధిక రుణాలిచ్చే బ్యాంకర్లతో సంప్రదించండి
- ఇతర రాష్ట్రాల విధానాలపై అధ్యయనం చేయండి
- ధాన్యం కొనుగోళ్లు సాఫీగా సాగేలా చూడండి
- అక్రమాలకు పాల్పడే మిల్లర్లపై ఉక్కుపాదం మోపండి
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

**హైదరాబాద్,(క్విక్ టుడే):** ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15వ తేదీలోగా రైతు రుణమాఫీ చేసి తీరాల్సిందేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులతో అన్నారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని వారిని ఆదేశించారు. రైతులను రుణ విముక్తులను చేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా



పెట్టుకున్నందున.. నిర్ణీత గడువులోగా నిధులను సమీకరించే ప్రయత్నాలు పూర్తి చేయాలన్నారు. ఇందుకోసం భారీ మొత్తంలో నిధులు ఇచ్చేందుకు ముందుకువచ్చే బ్యాంకర్లతో సంప్రదింపులు చేయాలని సూచించారు. రుణమాఫీకి సంబంధించి మహారాష్ట్ర, రాజస్థాన్, ఇతర రాష్ట్రాల్లో అనుసరించిన విధానాలను అధ్యయనం చేయాలని ఆదేశించారు. అవసరమైతే రైతుల సంక్షేమానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రుణమాఫీకి సరిపడే నిధులను సర్దుబాటు చేయాలని, ఎన్నికల కోడ్ ముగిసేలోపు ఈ నిధుల సమీకరణకు మార్గాలను అధ్యయనం చేయాలని అన్నారు. రూ.2 లక్షల రుణమాఫీకి సంబంధించి విధివిధానా లనూ రూపొందించాలని ఆదేశించారు. బుధవారం రైతు రుణ మాఫీ, ధాన్యం కొనుగోళ్లపై సంబంధిత అధికారులతో సచివాల యంలో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ?ధాన్యం కొను గోళ్లలో వేగం పెంచాలని, దళారుల జోక్యం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలం ప్రారంభానికి ముందే ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. తడిసిన ధాన్యం, తేమ విషయంలో రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. రైతుల నుంచి పంటను కొని మిల్లింగ్ చేసి రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

మిగతా 5లో...

## ఓటు బ్యాంక్ రాజకీయాలకు
# నేను దూరం

- అధిక సంతానం ఉన్నవారంటే పేదలే
- అది ఓ వర్గానికే అంటగట్టడం తగదు
- ప్రధాని మోడీ స్పష్టీకరణ

**వారణాసి,మే15(క్విక్ టుడే) :** తానెప్పుడూ ఓటు బ్యాంక్ రాజకీయాలకు పాల్పడలేదని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. నేను ఓటు బ్యాంకు రాజకీయాలు చేయను. సబ్‌కా సాథ్-సబ్‌కా వికాస్‌ను బలంగా నమ్ముతాను. నా మాటలపై జరిగిన దుష్ప్రచారం చూసి షాక్ అయ్యానని అన్నారు. తన వ్యాఖ్యలు పేదవారి అవస్థల గురించి మాత్రమేనని ప్రధాని నరేంద్రమోదీ స్పష్టంచేశారు. తన వ్యాఖ్యలను ముస్లిం సమాజం



గురించి అంటూ వక్రీకరించి జరిపిన దుష్ప్రచారం చేయడంపై ఆశ్చర్యపోయానన్నారు. చిన్నప్పుడు తమ ఇంట్లో ఈద్ పండగను కూడా నిర్వహించేవారమని ఓ న్యూస్ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు. ఎక్కువమంది పిల్లలు గురించి మాట్లాడినప్పుడు అది ముస్లింల గురించి అని ఎవరు చెప్పారని అన్నారు. పేద కుటుంబాల్లోనూ ఇదే పరిస్థితి. కొన్ని కుటుంబాల్లో వారి సామాజిక పరిస్థితితో సంబంధం లేకుండా అధిక సంతానం ఉంది. అది ఏ వర్గం అని నేను ప్రస్తావించలేదు. చూసుకో గలిగినంతమంది సంతానాన్నే కనాలి కానీ..వారిని ప్రభుత్వం చూసుకునే పరిస్థితి ఉండకూడదని మాత్రమే చెప్పాను అంటూ మోదీ స్పష్టత ఇచ్చారు. 2002లో గోధ్రా రైలు దహనకాండ అనంతరం గుజరాత్‌లో అల్లర్లు జరిగినప్పుడు మోదీ ఆ రాష్ట్రానికి

మిగతా 5లో...



- 4న ఇండియా కూటమిదే అధికారం
- మీడియా సమావేశంలో మల్లికార్జున ఖర్గే

## పోలింగ్ సరళి
# మాకే అనుకూలం

**లక్నో,మే15(క్విక్ టుడే) :** నాలుగు విడతల్లో జరిగిన పోలింగ్ తమకే అనుకూలంగా ఉందని, దేశ ప్రజలు మోదీకి వీడ్కోలు పలకాలని నిర్ణయించారని, ఓటు ద్వారా తమ అభిప్రాయాలను వెల్లడించారని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే అన్నారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తోందని ధీమా వ్యక్తం చేశారు. లక్నోలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. జూన్ 4న ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పడబోతోందని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలు దేశ భవిష్యత్తును తీర్చిదిద్దేవని అన్నారు. మన భవిష్యత్ తరాలు, వాళ హక్కులు, రిజర్వేషన్లను రక్షించడానికి ప్రజలు ప్రాధాన్యం ఇచ్చారని అన్నారు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణంపై ఇండియా అలయన్స్ పోరాడుతోందని చెప్పారు. రాజ్యాంగాన్ని రక్షిస్తేనే ప్రజలకు హక్కులుంటాయని అన్నారు. ఓటు ఉంటే ఎవరినైనా ప్రజాస్వామ్యంలో ఎన్నుకోగలమని అన్నారు. నియంతృత్వం, నిరంకుశత్వం ఉంటే ప్రజాస్వామ్యం

మిగతా 5లో...



## పదిరోజులపాటు
# థియేటర్ల బంద్

- ఆక్యుపెన్సీ లేకపోవడమే కారణం

**హైదరాబాద్,మే15(క్విక్ టుడే) :** సినిమా అనేది సగటు ప్రేక్షకుడికి ఆహ్లాదం.. ఆనందాన్ని ఇస్తుంది. ప్రతీరోజు ఎంతో కష్టపడుతూ ఉండే మనిషికి సినిమా కొంత రిలీఫ్‌ను ఇస్తుందని చెప్పువచ్చు. వీకెండ్ వచ్చిందంటే చాలు చాలా మంది సినిమాలకు వెళుతుంటారు. అయితే ఇటీవల తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల కారణంగా పెద్ద హీరోల సినిమాలు రిలీజ్ కాని పరిస్థితి. దీంతో థియేటర్లు వెళ్లే వారి సంఖ్య తగ్గిపోయింది. ఈ క్రమంలో తెలుగు ప్రేక్షకులకు తెలంగాణ థియేటర్స్ అసోసియేషన్ ఊహించని షాక్ ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రంలో పది రోజులపాటు

మిగతా 5లో...

## ఏపీ ఎన్నికల్లో
# 81.86 శాతం పోలింగ్

- ప్రధాన ఎన్నికల అధికారిముకేశ్‌కుమార్ మీనా వెల్లడి



వివరాలు 4లో

ఏపీ ఎన్నికల్లో 81.86 శాతం పోలింగ్ నమోదైందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిముకేశ్‌కుమార్ మీనా తెలిపారు. ఈవీఎంల ద్వారా 80.66 శాతం, పోస్టల్ బ్యాలెట్‌తో 1.2 శాతం పోలింగ్ నమోదైందని చెప్పారు.



## రైతులపై ఇంత
# నిర్లక్ష్యమా...

- తడిసిన ధాన్యం కొనడంలో ఎందుకీ ఉదాసీనత
- కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కెటిఆర్

**హైదరాబాద్,మే15(క్విక్ టుడే) :** రాష్ట్ర ప్రభుత్వం రైతులను విస్మరించి రాజకీయాలపైనే దృష్టి పెట్టిందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు గుప్పించారు. తడిసిన ధాన్యం కొనుగోలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యిందన్నారు.

మిగతా 5లో...

## తెలంగాణలో వచ్చే 3 రోజులు
# వానలు కురిసే అవకాశం

**హైదరాబాద్,మే15(క్విక్ టుడే) :** తెలంగాణలో వాతావరణం క్రమేపీ చల్లబడుతోంది. ఎండల తీవ్రత తగ్గింది. కొన్ని ప్రాంతాల్లో 47 డిగ్రీలకు పైనే ఉష్ణోగ్రతలు.. ప్రస్తుతం 40 డిగ్రీలకు పడిపోయింది. దీనికి కారణంగా ఉపరితల ఆవర్తనమే అని అంటున్నారు వాతావరణ శాఖ అధికారులు. మహారాష్ట్రలోని పశ్చిమ విదర్భ పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో అవర్తనం ఏర్పడిందని.. దీని కారణంగా రాష్ట్రంలో వచ్చే మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయన్నారు. బుధవారం.. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం



ఉంది. ఉరుములు, మెరుపులు, 30-40 కిమీ వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు తెలంగాణలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.గురువారం.. ఉరుములు, మెరుపులు, 40-50 కిమీ వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు తెలంగాణలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. అలాగే ఉరుములు, మెరుపులు, 30-40 కిమీ వేగంతో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని సిద్ధిపేట, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. శుక్రవారం.. ఉరుములు, మెరుపులు, 30-40 కిమీ వేగంతో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని జయశంకర్ భూపాలపల్లి, ములుగు,

మిగతా 5లో...

## ఓటమి భయంతోనే
# ఎపిలో అల్లర్లు

- కఠినంగా అణచివేయాల్సిందే
- ఎపిలో ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం
- ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మడం లేదు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



వివరాలు 2లో

# డబుల్ బెడ్ రూమ్ లలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

## ప్రభుత్వం స్పందించకపోతే మేమే గృహప్రవేశం చేయిస్తాం సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మే 15. (క్విక్ టుడే) :** జిల్లా కేంద్రంలోని సింగన్నగూడెం వద్ద 2015లో శంకుస్థాపన చేసి నిర్మించిన 565 డబల్ బెడ్ రూమ్ లను వెంటనే లబ్ధిదారులకు కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్ డిమాండ్ చేశారు. బుధవారం సింగన్నగూడెం లోని డబల్ బెడ్ రూమ్ లను పరిశీలించి పనుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసిందన్నారు. ఓట్ల రాజకీయాలతో వారికి పట్టాలు ఇచ్చిన ఇండ్లు కేటాయించలేదన్నారు. కోట్ల రూపాయల సంపదతో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ వినియోగం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తపరిచారు. త్రాగునీరు, డ్రైనేజీ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించి వెంటనే లబ్ధిదారులకు అందజేయాలన్నారు. డబుల్ బెడ్ రూమ్ ల వద్ద రక్షణ లేకపోవడంతో ఆ ఇంటి కిటికీలను డోర్లను దొంగలు ఎత్తుకుపోతున్నారని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని వీటిని అరికట్టాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అవుతున్న స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ అధికారులు నామమాత్రంగా పరిశీలించారని తప్ప పరిష్కరించలేదన్నారు. డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులను ఐక్యం చేసి నిరసన తెలుపడంతో పాటు ఆ గదులను వాటికి పట్టాల ప్రకారం కేటాయించి గృహప్రవేశం చేయిస్తామని హెచ్చరించారు. దీంతో సంపద నష్టపోకుండా ఉండడమే కాకుండా వినియోగంలోకి వస్తుందని జహంగీర్ తెలిపారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధలు మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ కాలనీకి ప్రభుత్వం నుండి వెంటనే నిధులు కేటాయించి డ్రైనేజీ తాగునీరు ఏర్పాటు చేయించాలన్నారు. చేసిన వెంటనే లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించాలన్నారు. లబ్ధిదారుల కేటాయించకపోతే తమ పార్టీ ఆధ్వర్యంలో వారికి కేటాయించి గృహప్రవేశం చేయిస్తామని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వము ఎమ్మెల్యేలు ఈ విషయంపై స్పందించి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, మండల కార్యదర్శి దయ్యాల నరసింహ, నాయకులు బందెల ఎల్లయ్య, అన్నంపట్ల కృష్ణ, చింతల శివ పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుక మల్లన్నను శాసనమండలికి పంపించాలి

## ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**నల్లగొండ జిల్లా ప్రతినిధి మే 15.( క్విక్ టుడే) :** ఉమ్మడి నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో శాసనమండలికి పంపించేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం యాదగిరిగుట్ట పట్టణ కేంద్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాలులో జరిగిన శాసనమండలి సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యావంతుడు, మూడు జిల్లాలపై సమగ్ర అవగాహన, పూర్తిస్థాయి పట్టుగలిగిన తీన్మార్ మల్లన్న గెలిపించుకోవడంతో ఉమ్మడి జిల్లాలు అభివృద్ధి చెందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గానికి చెందిన తనకు శాసనమండలి అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం



ప్రకటించడం సంతోషకరమని అన్నారు. శాసనమండలికి ఎన్నికై పార్టీ శ్రేణులు, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం తన పదవిని పూర్తిస్థాయి లో ఉపయోగిస్తానని ఈ సందర్భంగా ఆయన పార్టీ శ్రేణులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, ఆలేరు ఎంపీపీ గంధమల్ల అశోక్, ఆత్మకూర్ ఎం ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం, జడ్పిటిసి సభ్యులు కోడిత్యాల నరేందర్ గుప్తా పాల్గొన్నారు.
















# పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతం

### ఎన్నికల రిటర్నింగ్ అధికారి నల్గొండ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన




**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మే 15. (క్విక్ టుడే ) :** పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ చాలా ప్రశాంతంగా జరిగిందని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన తెలిపారు. బుధవారం నల్గొండ కలెక్టరేట్లోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. నల్గొండ పార్లమెంటు స్థానంలో 74.03 శాతం పోలింగ్ నమోదు అయిందని, పోస్టల్ బ్యాలెట్ ద్వారా మరో 2 శాతం పోలింగ్ నమోదు అయిందని తెలిపారు. ఏడు నియోజకవర్గాల నుండి ఈవీఎంలు జిల్లా కేంద్రంలోని అనిశెట్టి దుప్పలపల్లి వద్ద ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచామని, ఈ స్ట్రాంగ్ రూములలో మూడంచెల భద్రత వ్యవస్థ ఏర్పాటు చేసామన్నారు .లోకసభ ఎన్నికల ఓట్ల లెక్కింపు జూన్ 4న ఉంటుందని తెలిపారు. వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టపద్రుల శాసనమండలి నియోజకవర్గ ఉప ఎన్నికకు సంబంధించి ఈనెల 2న నోటిఫికేషన్ విడుదలైందని, ఈనెల 13న నామినేషన్లు వేసిన వారిలో 11 మంది తమనామినేషన్లను ఉపసంహరించుకున్నారని, ఈ ఉప ఎన్నికలో 52 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని తెలిపారు. ఈ ఉప ఎన్నిక నియోజకవర్గ పరిధి 12 జిల్లాలలో ఉందని, 12 మంది అదనపు కలెక్టర్లు ఏ ఆర్ ఓ లు గా ఉన్నారని, పోటీలో ఉన్న అభ్యర్థులు ప్రచారం మొదలు పెట్టుకోవచ్చని, దానికి సంబంధించిన అనుమతులు జిల్లా స్థాయిలో నైతే ఏఆర్వోల వద్ద అనుమతి తీసుకోవాలని, మొత్తం నియోజకవర్గమైతే నల్గొండ లోని ఆర్వో కార్యాలయంలో అనుమతి తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పార్లమెంట్ ఎన్నికల లాగానే ఉంటుందని, అభ్యర్డులు ఏవైనా ప్రకటనలు ఇవ్వాలనుకుంటే ఎంసీఎంసీ వద్ద ప్రి సర్టిఫికేషన్ తీసుకోవాలన్నారు. ఈనెల 27న పోలింగ్ ఉంటుందని, నియోజకవర్గ పరిధిలోని 12 జిల్లాలలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ లు ఏర్పాటు చేశామని అక్కడినుండే బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాల పంపిణీ ఉంటుందని, పోలింగ్ అనంతరం 12 జిల్లాలకు చెందిన బ్యాలెట్ బాక్స్ లు అన్నీ నల్గొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్స్ కి తరలిస్తామని తెలిపారు. జూన్ 5న నల్గొండ జిల్లా కేంద్రంలో కౌంటింగ్ ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ మీడియా సమావేశానికి సహాయ సంచాలకులు యు వెంకటేశ్వర్లు హాజరయ్యారు.

# కార్పొరేట్ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

### ఈనెల 30 వరకు గడువు జిపిఏ 7 కు పైన సాధించిన విద్యార్థులకు అవకాశం

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మే 15.( క్విక్ టుడే) :** విద్యా సంవత్సరం 2024 మార్చిలో 10వ, తరగతి ఉత్తీర్ణులై జిపిఏ 7, ఆ పైన పొందిన, నల్లగొండ జిల్లాలోని యస్సి,యస్టి, బిసి, ఇబిసి, మైనార్టీ, దివ్యాంగుల, విద్యార్థులు కార్పోరేట్ కళాశాల యందు అడ్మిషన్ కు నేటి నుండి ఈనెల 30వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు.

**అర్హతలు ఇవే..**

ధరఖాస్తు చేసుకొను విద్యార్థులు ఏదేని సంక్షేమ శాఖల వసతి గృహములలో గడిచిన 3 సం. రాలు వసతి పొంది, ప్రభుత్వ లేదా ఎయిడెడ్, ఆశ్రమ పాఠశాలలు, (కెజిబియస్) కస్తుర్బా పాఠశాల యందు చదవినవారై ఉండాలి. అంతేకాకుండా ప్రభుత్వ, మున్సిపాలిటీ, జిల్లా పరిషత్ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు జవహర్ నవోదయ విద్యాలయములో చదివిన విద్యార్థులు అదేవిధంగా సాంఘిక సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న బెస్ట్ అవైలబుల్ స్కీం యందు చదివిన వారు కూడ అర్హులు. విద్యార్థుల (తల్లి/దండ్రుల) సంవత్సర ఆదాయం యస్సి, యస్టి, బిసి, ఇబిసి, మైనార్టీ దివ్యంగుల విద్యార్థుల వారికి అర్బన్ లో రూ.2.00 లక్షలు (పట్టణ ప్రాంతం), రూ.1.50 లక్షలు (గ్రామీణ ప్రాంతం) మించరాదు.

**స్కాన్ చేయాల్సిన పత్రాలు..**

విద్యార్థులు ఆన్-లైన్లో ధరఖాస్తు చేసుకొనే అప్పుడు ఈ క్రింద చూపిన దృవ పత్రములను స్కాన్ చేసి ఆన్లైన్లో అప్లోడ్ చేయాలి. విద్యార్థి మార్చి, 2024లో పరీక్ష వ్రాసి పాస్ అయిన 10వ, తరగతి హాల్ టికెట్ నెంబర్, ఇతర వివరములు పొందుపరచాలి. కుల దృవీకరణ పత్రము మీ సేవా నుండి పొందినది జతపర్చలి. ఆదాయ దృవీకరణ పత్రము కూడ మీ సేవా నుండి 1 ఏప్రిల్ 2024 తరువాత పొందినది ఉండాలి. విద్యార్థి పేరున బ్యాంకు అకౌంట్ తీయాలి. బ్యాంకుపేరు, ఆయొక్క అకౌంట్ నెంబర్ను ధరఖాస్తులో చూపాలి. ఆధార్ కార్డు నెంబర్ తప్పక కల్గివుండాలి. రేషన్ కార్డు ప్రతి / ఫుడ్ సెక్యురిటి కార్డు జత పరచాలి. పాస్పోర్టు సైజ్ ఫోటోను జతచేయాలి. విద్యార్థి ఏదేని కళాశాలను ఎంచుకొనవచ్చును. దివ్యాంగులు అయినచో సంబంధిత దృవీకరణ పత్రం జతపర్చవలెను.

విద్యార్థులు telanganaepass.cgg.gov.in అను వెబ్సైట్ నందు నమోదు చేసే అప్పుడు. సూచించిన అన్ని దృవీకరణ పత్రాలు తప్పని సరిగా కల్గివుండాలి. ఏ దృవీకరణ పత్రము లేకున్న అడ్మిషన్ ఇవ్వబడదని స్పష్టం చేశారు.

# పట్టభద్రుల ఉప ఎన్నిక నిర్వహణకు బ్యాలెట్ బాక్సులు సిద్ధం



### నల్లగొండ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మే 15, (క్విక్ టుడే ) :** రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం నుండి వరంగల్-ఖమ్మం-నల్గొండ శాసనమండలి నియోజకవర్గ ఉప ఎన్నిక నిర్వహణ పై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు రిటర్నింగ్ అధికారి, నల్గొండ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందనతో పాటు, ఈ నియోజకవర్గ పరిధిలో ఉన్న 12 జిల్లాల ఏ ఆర్ వో లు నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి హాజరయ్యారు. ఈ శాసన మండలి ఉప ఎన్నికలో బ్యాలెట్ బాక్స్ లు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, శిక్షణ కార్యక్రమాల నిర్వహణ పై పలు సూచనలు చేశారు. శాసన మండలి ఉప ఎన్నిక నిర్వహణకు సరిపడా బ్యాలెట్ బాక్సులు ఉన్నాయని, ఎన్నికల కోడ్ ఉల్లంఘన, అనుమతులు, ఎన్నికల ప్రచారం, ఎన్నికల ర్యాలీలు, అభ్యర్థులు పాటించాల్సిన విషయాలపై, పాటించకూడని అంశాలపై అభ్యర్థులకు బుధవారం జరిగిన సమావేశంలో అవగాహన కల్పించామని రిటర్నింగ్ అధికారి, నల్గొండ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన ఎన్నికల సంఘం అధికారులకు తెలిపారు. %ూ%బ్యాలెట్ పేపర్లు, పోస్టల్ బ్యాలెట్ లకు సంబంధించి ఏఆర్వోలు ఎప్పటికప్పుడు రిజిస్టర్ నిర్వహించాలని, అభ్యర్థులకు అనుమతులు మాన్యువల్ గా ఇవ్వాలని సూచించారు. పార్లమెంటు ఎన్నికల లాగానే ఎఫ్ ఎస్ టి టీమ్స్ కొనసాగుతాయని తెలిపారు. అదనపు ఎన్నికల అధికారులు సర్ఫరాజ్ అహ్మద్,లోకేష్ కుమార్,డిప్యూటీ సి ఈ ఓ సత్యవాణి పాల్గొనగా,నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి మిర్యాలగూడ ఆర్ డి ఓ, ఏ ఆర్ ఓ శ్రీనివాసరావు, చండూరు ఆర్ డి ఓ,ఏ ఆర్ ఓ సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు.

# 4,48,328 మంది ఓటు వేయలే

### ఓటర్ కార్డును గుర్తింపు కార్డుగానే భావిస్తున్న కొందరు

**నల్గొండ జిల్లా ప్రతినిధి. మే 15, (క్విక్ టుడే) :**
ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకం. దేశ చరిత్రలో ఒక్క ఓటు తేడాతో ఓడిపోయిన అభ్యర్థులూ ఉన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని కేంద్ర ఎన్నికల సంఘం, జిల్లా యంత్రాంగం ఎంతగా ప్రచారం చేసినప్పటికీ దాని వినియోగంలో మాత్రం చాలా మంది దూరంగా ఉంటున్నారు. మన ఒక్క ఓటుతో ఏమవుతుందిలే అనే ధోరణి లోనే ఉన్నారు. సోమవారం జరిగిన లోక్సభ ఎన్నికల్లో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 448328 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోలేదు. నల్గొండ జిల్లా వ్యాప్తంగా మొత్తం 1725465 మంది ఓటర్లు ఉండగా 1277137 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లాలో 4.40 లక్షల మంది ఓటుకు దూరంగా ఉండటానికి కారణాలను యంత్రాంగం పరిశీలిస్తోంది. ఓటర్ల పండగ లాంటి కార్యక్రమాలు, చైతన్య సదస్సులు 2కె,5కె రన్ వంటివి నిర్వహించి ఓటర్లను చైతన్య పరిచారు. నల్గొండ జిల్లాలోహుజూర్నగర్ నియోజకవర్గంలో అత్యధికంగా 191945 ఓట్లు పోలవగా, అత్యల్పంగా మిర్యాలగూడ నియోజకవర్గంలో 173334 పోలవడం గమనార్హం. ఓటు వినియోగంలో పట్టణ ఓటర్ల కన్నా గ్రామీణ ఓటర్లలోనే చైతన్యం ఎక్కువ ఉంది. ఓటరు కార్డును కేవలం గుర్తింపు కార్డుగా మాత్రమే చాలా మంది ఉపయోగిస్తున్నారనేది స్పష్టమవుతోంది. నల్గొండ జిల్లాలో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నియోజకవర్గంలో మొత్తం ఓట్లు పోలైనవి, వేయనివారు వివరాలు ఇలా ఉన్నాయి.

దేవరకొండ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 262480, ఓట్లు పోలైనవి 185310, ఓటు వేయను వారు 77170 మంది ఓటర్లు. అదేవిధంగా నాగార్జునసాగర్ లో మొత్తం ఓటర్లు 236484, పోలైనవి 176190, ఓటు వేయని వారు 60294, మిర్యాలగూడలో మొత్తం ఓటర్లు 236343, పోలైనవి 173334, ఓటు వేయని వారు 63009. హుజూర్నగర్ లో మొత్తం ఓటర్లు 251444, పోలైనవి 192945, ఓటు వేయని వారు 59499. కోదాడలో మొత్తం ఓటర్లు 245187, పోలైనవి 184415, ఓటు వేయని వారు 60772. సూర్యాపేటలో మొత్తం ఓటర్లు 244116, పోలైనవి 178378, ఓటు వేయని వారు 65738. నల్లగొండ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 1725465, పోలైనవి 187565, ఓటు వేయని వారు 61846 మంది ఓటర్లు ఉన్నారు.

# ఓట్ల డూప్లికేషన్ పై బిఆర్ఎస్ సీరియస్

### కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదుకు రంగం సిద్ధం

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. మే 15.( క్విక్ టుడే ) :**
నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలో ఒక్కో ఓటరు రెండేసి ఓట్లు వేసిన అంశాన్ని బి ఆర్ యస్ పార్టీ సీరియస్ గా తీసుకుంటుంది.రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడిన 41 వ వార్డు లోని పోలింగ్ స్టేషన్ 176,137 లలో పొలయిన ఓటరు నెంబర్ %ఛ్గీూ 2589125,ఛ్గీూ% 2526655 ఒక్కరే కావడంతో ఈ విషయాన్ని ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసేందుకు ఆ పార్టీ న్యాయనిపుణులను సంప్రదిస్తుంది.అవసరమైతే తిరిగి పోలింగ్ నిర్వహించాలని ఎన్నికల సంఘానికి ఆ పార్టీ ఫిర్యాదు చేయనుంది.ఇదే వార్డులో ఈ తరహా వంద ఓట్ల వరకు పొలు అయినట్లుగా ఆ పార్టీ అనుమానిస్తుంది.దానికి తోడు పక్కనే ఉన్న 42 వ వార్డులో పొలయిన ఓట్లు 41 వ వార్డులో కుడా పోలయినట్లు ఆపార్టీ దృష్టికి రావడంతో నల్గొండ లోకసభ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుక పోయేందుకు సన్నద్ధం అవుతున్నారు.రిపోలింగ్ అయ్యే దాకా కౌంటింగ్ ను నిలిపి వేయాలని ఆయన ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల సంఘం అధికారులు రంగంలోకి దిగి డూప్లికేషన్ కు సంబంధించిన అంశాలపై విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. ఓటర్ల డూప్లి కేషన్ ను పరిశీలించాల్సిన బి ఎల్ ఓ లు అధికార పార్టీకి అనుకూలంగా ఉన్నందునే ఇటువంటి దుష్పరిణామాలు చోటు చేసుకున్నాయని ఈ విషయంలో స్థానిక అధికారులు జోక్యం చేసుకుని చర్యలు తీసుకోని పక్షంలో కేంద్ర ఎన్నికల సంఘంతో పాటు న్యాయస్థానలను ఆశ్రయించేందుకు బి ఆర్ యస్ పార్టీ కసరత్తు చేస్తున్నట్లు బి ఆర్ యస్ లోకసభ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి పేర్కొన్నారు.

## అయ్యప్ప సన్నిధిలో మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యేలు

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 15 (క్విక్ టుడే):**
ప్రజలందరూ సంతోషంగా ఉండి అభివృద్ధిలో ముందుకు పోవాలని దేశం సైతం సుభిక్షంగా ఉండాలనే ఉద్దేశంతో శబరిమల వెళ్లి అయ్యప్ప స్వామిని దర్శించుకోవడం జరిగిందని రాష్ట్ర రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.



బుధవారం కేరళలో ఉన్న అయ్యప్ప స్వామినీ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో పాటుగా ఎమ్మెల్యేలు డాక్టర్ తెల్లం వెంకటరావు, జారే ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు తోపాటు నాయకులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్కు అత్యధిక సీట్లు రావాలని అయ్యప్ప స్వామిని వేడుకోవడం జరిగిందని అంతేకాకుండా రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావాలని కోరుకోవడం జరిగిందని పొంగులేటి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే తండ్రి కర్మలకు హాజరైన జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత

**ఇల్లందు మే 15, క్విక్ టు డే న్యూస్ :** ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య తండ్రి పుల్లయ్య (80) కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడంతో టేకులపల్లి మండలం లోని



కోయగూడెం స్వ గ్రామంలో బుధవారము దశ దిన కర్మలు జరిగాయి. నేపథ్యంలో బూర్గంపాడు మండల బి ఆర్ఎస్ పార్టీ జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత కొండారెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై కోరం పుల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కోరం కనకయ్య తో ముచ్చటించారు. ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు కోరం కనకయ్య తండ్రి దశదినకర్మలకు బి ఆర్ఎస్ పార్టీ బూర్గంపాడు మండలం జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత కొండారెడ్డి దంపతులు హాజరు కావడంతో మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఒకింత ఆలోచనలు పుట్టుకొచ్చాయి. కార్యక్రమం లో ఆలపల్లి ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి, పలువురు జడ్పీటీసీలు, ఎంపీపీలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

### హర్షం వ్యక్తం చేసిన పినపాక పోలింగ్ రిటర్నింగ్ ఆఫీసర్ ప్రతీక్ జైన్



**పినపాక మే 15, క్విక్ టు డే న్యూస్ :** మహబూబాబాద్ (ఎస్టి) పిసి పార్లమెంట్ ఎన్నికలు పోలింగ్ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సజావుగా జరగడం పట్ల 110-పినపాక (ఎస్టి) నియోజకవర్గం పినపాక అసిస్టెంట్ రిటర్నింగ్,/ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ బుధవారం భద్రాచలం పౌర సంబంధాల శాఖ అధికారి ఆధ్వర్యంలో వెలువడిన ఒక పత్రికా ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన మార్చి 16 నుండి, నోటిఫికేషన్ ఏప్రిల్ 18 నాటి నుంచి మే 13 న పోలింగ్ ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల నిర్వహణలో నియోజకవర్గం ప్రజల సహకారం, వారి యొక్క భాగస్వామ్యం మరువలేనిదని కొనియాడారు. అలాగే ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా జరగడానికి సహకరించిన వివిధ పార్టీల రాజకీయ ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు ఆయన అభినందనలు తెలిపారు. సమస్యాత్మక ప్రభావిత మండలాలైన గుండాల, కరకగూడెం, ఆళ్లపల్లి మండలాలలో ఎటువంటి విఘాతం కలగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని, ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన అధికారులకు, అనధికారులకు పినపాక నియోజకవర్గం లోని మండలాల ప్రజలకు ముఖ్యంగా పాత్రికేయులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పినపాక నియోజకవర్గం ఎన్నికలు సజావుగా జరగడానికి ప్రత్యేక బాధ్యత తీసుకొని విధులు నిర్వహించిన మణుగూరు తాసిల్దార్ రాఘవరెడ్డి మరియు నయాబ్ తాసిల్దార్ ఎలక్షన్ నాగరాజు మరియు రెవెన్యూ సిబ్బందికి అందరికీ పేరుపేరునా అభినందిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఎన్నికల హింసపై ఇసి సీరియస్

**- ముందే హెచ్చరికలు ఉన్నా ఎందుకీ ఉదాసీనత - వెంటనే వివరణ ఇవ్వడానికి రండి - సిఎస్, డిజిపిలకు ఇసి ఆదేశం**

**న్యూఢిల్లీ,మే15:** పల్నాడు, చంద్రగిరి సహా పలు హింసాత్మక ఘటనలపై ఈసీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎన్నికల్లోనూ, అనంతరం జరిగిన హింసాత్మక ఘటనలకు సంబంధించి వివరణ ఇవ్వాల్సిందిగా ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాలను ఆదేశించింది. ఈ ఘటనలపై వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాల్సిందిగా ఈసీ సమన్లు పంపింది. హింసాత్మక ఘటనలు జరుగుతాయని ముందే హెచ్చరికలు ఉన్నా .. పోలింగ్ రోజు అంత నిర్లిప్తంగా ఎందుకు వ్యవహరించారని ఈసీ ప్రశ్నించినట్టు తెలుస్తోంది. ఈ వ్యవహారంపై వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాల్సిందిగా ఆదేశించింది. ఈమేరకు ఇద్దరు అధికారులు గురువారం దిల్లీ వెళ్లి కేంద్ర ఎన్నికల కమిషన్ ముందు హాజరై వివరణ ఇవ్వనున్నారు. ఎన్నికలతో పాటు అనంతరం జరిగిన హింసాత్మక ఘటనలపట్ల స్థానిక అధికారులు నిర్లిప్తంగా, నిర్లక్ష్యంగా వదిలేసినట్టు ఈసీ గుర్తించింది. పల్నాడులో స్వయంగా పర్యటించిన ఏపీ ప్రత్యేక అబ్జర్వర్ రామ్మోహన్ మిశ్రా ఈ అంశాలను నేరుగా సీఈసీకి నివేదించినట్టు తెలుస్తోంది. పోలింగ్ అనంతరం మంగళవారం తాడిపత్రి, తిరుపతి, కారంపూడి రణరంగంగా మారాయి. తిరుపతిలోని శ్రీపద్మావతి మహిళ విశ్వవిద్యాలయం ఆవరణలో వైకాపా నాయకులు మారణాయుధాలతో రెచ్చిపోయారు. ఈవీఎంలను భద్రపర్చిన స్టాం÷-రగ్‌రూమ్‌లను పరిశీలించేందుకు వచ్చిన చంద్రగిరి తెదేపా అభ్యర్థి పులివర్తి నానిపై హత్యాయత్నం చేశారు. చంద్రగిరి వైకాపా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి.. ఆయన కుమారుడు, ప్రస్తుతం పార్టీ అభ్యర్థి మోహిత్‌రెడ్డిల అనుచరులు సమ్మెట, కర్రలు, రాళ్లు, బీరు సీసాలతో దాడులు చేస్తూ వీరంగం సృష్టించారు. నానితోపాటు ఆయన డ్రైవర్, గన్‌మెన్లపై ఒక్కసారిగా విరుచుకుపడ్డారు. తేరుకునేలోగానే దుండగులు దాడి చేయడంతో గన్‌మెన్ గాల్లోకి కాల్పులు జరిపారు. వెరవకుండా వైకాపా మూకలు దాడిని కొనసాగించడంతో నాని భుజానికి గాయాలయ్యాయి. గన్‌మెన్ తలకూ తీవ్రగాయమైంది. పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడిలో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తన అనుచరులతో విధ్వంసం సృష్టించారు. తన కారుపై ఎవరో రాయి వేశారనే నెపంతో తెదేపా కార్యాలయాన్ని ధ్వంసం చేశారు. కారంపూడి మీదుగా వెళ్తుండగా ఆయన కాన్వాయ్‌లోని ఓ కారుపై గుర్తుతెలియని వ్యక్తి రాయి విసిరాడనే నెపంతో ఆగ్రహంతో ఊగిపోయారు. సమీపంలోనే ఉన్న తెదేపా కార్యాలయం వైపు కాన్వాయ్ వెళ్లి ఆగింది. కార్లలో ఉన్న వైకాపా గూండాలు కర్రలు, కత్తులు, రాడ్లు బయటకు తీసి తెదేపా కార్యాలయంలోకి దూసుకెళ్లారు. కుర్చీలను పగలగొట్టారు. రాళ్లు విసిరారు. ఫ్లెక్సీలను చించేశారు. తలుపులు ధ్వంసం చేశారు. అటుగా కారులో వెళ్తున్న తెదేపా కార్యకర్త మస్తాన్ జానీబాషా కుమారుడు బుడ్డు, షేక్‌జాన్‌ను అడ్డుకున్నారు. వారిని బయటకు రప్పించి దాడి చేసి, ఆపై కారుకు నిప్పుపెట్టారు. రోడ్లపై తిరుగుతూ బీభత్సం సృష్టించారు. దుకాణదారులపైనా దాడులకు తెగబడ్డారు. పున్నమ్మ తోపుడు బండిని విరగ్గొట్టారు. అక్కడే కూర్చొని ఉన్న ఆమె కుమార్తె, మనవరాలిపై దాడి చేశారు. అనంతపురం జిల్లా తాడిపత్రిలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఎన్నికల ముందు అన్నట్లుగానే విధ్వంసకాండను సృష్టించారు. తాడిపత్రిని యుద్ధభూమిగా మార్చారు. తాడిపత్రిలోని చింతలరాయుని పాళెంలో ఉన్న వైకాపా ఏజెంట్లు సంజీవ, అజయ్, మరో నలుగురు కలసి తెదేపా ఏజెంట్ భాను, ఆ పార్టీ వర్గీయుడు మోహన్‌లపై దాడికి దిగారు. అంతలో తెదేపా నాయకుడు సూర్యముని అనుచరులు వైకాపా ఏజెంట్ సంజీవను నిలదీయగా అతను ఎమ్మెల్యే పెద్దారెడ్డి దృష్టికి తీసుకెళ్లాడు. ఎమ్మెల్యే ఆవేశంతో ఊగిపోయి నా వర్గీయుడినే ప్రశ్నిస్తారా? అని తన అనుచరులతో సూర్యముని ఇంటి వద్దకు వెళ్లి రాళ్లదాడికి దిగారు. స్పెషల్ కమాండెంట్ శ్రీనివాసరావు.. బలగాలతో వెళ్లి అల్లరి మూకలను చెదరగొట్టారు. వైకాపా మూకల దాడిలో ఆయనతోపాటు పట్టణ సీఐ మురళీకృష్ణకు తీవ్రగాయాలయ్యాయి.




ఇద్దరు కానిస్టేబుళ్లూ గాయపడ్డారు. ఈ విషయం తెలియగానే మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి సూర్యముని ఇంటి వద్దకు వచ్చి పరామర్శించారు. ఆ తర్వాత తెదేపా వర్గీయులు పెద్దారెడ్డి అరాచకాన్ని నిరసిస్తూ రాస్తారోకో చేశారు. అనంతరం అక్కడి నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలోకి చేరుకోగా, అక్కడ దాడికి పక్కా వ్యూహంతో ఉన్న వైకాపా వర్గీయులు ట్రాక్టర్లతో రాళ్లను తెప్పించుకుని తెదేపా వారిపైకి విసిరారు. తెదేపా వర్గీయులపై బాణసంచా పేల్చారు. కేంద్ర బలగాలు రంగ ప్రవేశం చేసి అల్లరి మూకలను చెదరగొట్టాయి.

## యాదాద్రి ధర్మల్ పవర్ ప్లాంట్‌లో ట్రయల్ రన్

**విజయవంతంగా చేపట్టిన అధికారులు**

**యాదాద్రి,మే15:** యాదాద్రి ధర్మల్ పవర్ ప్లాంట్‌లో అధికారులు రెండు యూనిట్లకు విజయవంతంగా ట్రయల్ రన్ నిర్వహించారు. ప్లాంట్‌కు అవసరమైన మెటీరియల్ సరఫరా, రైల్వే, రోడ్డు రవాణా వ్యవస్థలను త్వరగా అందుబాటు లోకి తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైతే ప్రత్యేక పాలసీ తీసుకునేందుకు సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలో యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో ఉన్న రెండు యూనిట్లకు సంబంధించిన యాక్సిలరీ బాయిలర్లను లైట్ అప్ చేశారు . దీంతో యాదాద్రి ప్లాంట్ పవర్ జనరేషన్‌లో చారిత్రక ఘట్టం మొదలైంది. దశల వారీగా పవర్ జనరేషన్ చేపట్టి త్వరలో గ్రిడ్‌కు అనుసంధానం చేయనున్నారు. ఇటీవలే యాదాద్రి విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి కేంద్ర పర్యావరణ శాఖ అనుమతిచ్చింది. దీంతో జెన్ కో విద్యుత్ ఉత్పత్తికి సన్నాహాలు చేసింది. దీనిలో భాగంగా మొదటి విడతగా 800 మెగా వాట్లను ఉత్పత్తి చేసే రెండు యూనిట్లతో 1,600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసింది. ఈ రెండు యూనిట్లకు సంబంధించిన యాక్సిలరీ బాయిలర్లను లైట్ అప్ చేశారు. ఆ తర్వాత రెండో విడతలో మరో 800 మెగావాట్ల మూడు యూనిట్లతో 24,00 మెగా వాట్లు ఉత్పత్తి చేయనున్నారు. మొత్తంగా యాదాద్రి థర్మల్ పవర్ లాంట్ నుంచి 4,000 మెగావాట్ల కెపాసిటీతో యాదాద్రి పవర్ ఎలాంట్ ఏర్పాటైంది. ఇటీవల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వైటీపీఎస్ పనుల పురోగతిని పరిశీలించిన విషయం తెలిసిందే.

# ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం

**- అకాల వర్షాలతో తడిసిన ధాన్యం - పలుచోట్ల వర్షానికి కొట్టుకుపోయిన నష్టం**

**- ప్రకటనలే తప్ప కానరాని కార్యాచరణ - ప్రభుత్వ తీరుపై మండిపడ్డ అన్నదాతలు**

**- పలుచోట్ల నిరసనలు..ధర్నాలు..రాస్తారోకోలు - బీబీనగర్ వద్ద జాతీయ రహదారిపై ధర్నాతో నిలిచిపోయిన ట్రాఫిక్**

**హైదరాబాద్,మే15:** వరిధాన్యం కొనుగోళ్లలో జాప్యం సాగుతుంది. ఇటీవల కురిసిన అకాల వర్షాలతో వరిధాన్యం తడిసి ముద్దయ్యింది. అంతేకాకుండా తేమ శాతం కూడా పెరిగింది. అకాల వర్షాలతో పలు జిల్లాల్లో ధాన్యం తడిసింది. కల్లాల్లో పోసిన ధాన్యంతో పాటు, మార్కెట్ యార్డుల్లోనూ ధాన్యం తడిసి ముద్దయ్యింది. పలు చోట్ల కొట్టుకు పోయింది. దీంతో రైతులు లబోలదిబోమంటున్నారు. ధన్యం కొంటామని అంటున్నప్పటికీ ధాన్యం కొనుగోళ్లలో అధికారులు జాప్యం చేస్తున్నారు. దీంతో అన్నదాతలు రోడ్డెక్కుతున్నారు. తేమ శాతంతో సంబంధం లేకుండా.. వరిధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అకాల వర్షాలు కురిశాయి. దీంతో ఐకెపి కేంద్రాల వద్ద వరిధాన్యం తడిసి పోయింది. ఇప్పటికీ కొనుగోళ్లు మందకొడిగా సాగుతున్నాయి. అంతేకాకుండా తేమ శాతం పెరిగిపోయింది. దీంతో తేమ శాతం ఆధారంగానే ధాన్యాన్ని కొనుగోళ్లు చేస్తున్నారు. అయితే.. తడిసిన వరిధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోనరావుపేట మండలం మల్కాపేట గ్రామంలో రైతులు ఆందోళన చేశారు. తడిసిన పరిధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. 20 రోజుల క్రితం ధాన్యాన్ని తీసుకొచ్చినా కొనుగోలు చేయడం లేదని రైతులు రోడ్కెక్కారు. అదే విధంగా పరిధాన్యం తడిసిపోవడంతో తేమ శాతాన్ని పరిగణలోకి తీసుకొని కొనుగోలు చేస్తున్నారు. ఇంకా 20 శాతం వరకు కొనుగోలు చేయలేదు. ఇప్పుడు నాతవరణం కూడా మారిపోయింది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మరో పది రోజుల్లో నైరుతి రుతుపవనాలు రానున్నాయి. ఖరీఫ్ సీజన్ కూడా ఆరంభంకానుంది. వెంటనే.. పరిధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కొన్ని చోట్ల వరిధాన్యం కొనుగోలు చేసినా.. సకాలంలో డబ్బులు రావడం లేదు. ఈ నాలుగైదు రోజుల్లో వరిధాన్యం పూర్తిగా కొనుగోలు చేయాలని కోరుతున్నారు. అధికారులు మాత్రం ఎలాంటి ఆందోళన చెందవద్దని రైతులకు సూచిస్తున్నారు. పూర్తి స్థాయిలో పరిధాన్యాన్ని కొనుగోలు చేస్తామని హామీ ఇస్తున్నారు. అయితే ప్రభుత్వ తీరుపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. సకాలంలో వరిధాన్యం కొనుగోలు చేయాలని కోరుతున్నారు. అకాల వర్షాల కారణంగా వరిధాన్యం తడిసిపోయిందని రైతులు చెబుతున్నారు. తేను శాతం పేరుతో సరిగా కొనుగోలు చేయడం లేదని అంటున్నారు. వెంటనే పరిధాన్యాన్ని కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అనేకచోట్ల ఇదే పరిస్థితి ఉండడంతో ధాన్యం కొనుగోళ్ల జాప్యంపై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం కష్టపడి, అప్పులు చేసి పంటలు పండిస్తే ప్రభుత్వం కోనుగోలు చేయక పోవడంతో ప్రభుత్వంపై మండి పడుతున్నారు. కండ్ల ముందే పంటలు పాడవుతున్నా పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన రైతులు ఆందోళన బాటపడుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాలను దిగ్బంధిస్తూ, రోడ్లపై బైఠాయిస్తూ తమ నిరసనను తెలుపుతున్నారు. తాజాగా యాదాద్రి భువనగిరి జిల్లాలో అన్నదాతలు ఆందోళన బాటపట్టారు.నెల గడుస్తున్నా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో తమ ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడంతో ఆగ్రహించిన రైతులు, బుధవారం బీబీనగర్ మండలం గూడూరు గ్రామంలో హైదరాబాద్ -వరంగల్ జాతీయ రహదారిని దిగ్బంధం చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. గంట పాటు రాస్తారోకో నిర్వహించారు. దీంతో జాతీయ రహదారిపై ఎక్కడికక్కడ వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి. స్థానిక తహసీల్దార్ శ్రీధర్ ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. కాగా, అంతకుముందు భువనగిరి మండలం పచ్చల్లపాడు తండా గ్రామానికి చెందిన గిరిజన రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట ధర్నాకు దిగారు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి వడ్లు కొనకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



# పులివర్తి నానిపై దాడి కేసులో ముమ్మర దర్యాప్తు

**- అనుమానితులను అరెస్ట్ చేసి విచారిస్తున్న పోలీసులు - పోలీసుల వైఖరికి నిరసనగా నాని భార్య సుధ ఆందోళన**

**తిరుపతి,మే15:** పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో చంద్రగిరి టిడిపి అభ్యర్థి పులివర్తి నానిపై జరిగిన హత్యాయత్నం కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఆరుగురు అనుమానితులను రామచంద్రాపురం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని తిరుపతికి తరలించి రహస్యంగా విచారిస్తున్నారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న జడ్పీటీసీ సభ్యురాలి భర్త భానుప్రకాష్‌రెడ్డి, నడవలూరు సర్పంచ్ గణపతిరెడ్డి కోసం పోలీసులు గాలిస్తున్నారు. నానిపై దాడిలో సుమారు 15 మంది పాల్గన్నట్లు సీసీ కెమెరాల ఆధారంగా పోలీసులు గుర్తించారు. నిందితులను గంటలో అదుపులోకి తీసుకుంటామని జిల్లా ఎస్పీ ప్రకటించారు. ఇప్పటి వరకు వారిని అదుపులోకి తీసుకోకపోవడంపై టిడిపి నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు పోలీసుల వైఖరిని నిరసిస్తూ పులివర్తి నాని భార్య సుధ ఆందోళనకు దిగారు. 24 గంటలు గడుస్తున్నా నిందితులను పట్టుకోలేదంటూ తిరుచానూరు పీఎస్ వద్ద ఆమె నిరసన చేపట్టారు. పద్మావతి యూనివర్శిటీలో చంద్రగిరి అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి పులవర్తి నానిపై జరిగిన హత్యాయత్నం కాక రేపుతోంది. గంటలో నిందితులను అరెస్టు చేస్తామన్న ఎస్పీ ఇప్పుడు చేతులు ఎత్తేశారని నాని భార్య సుధారెడ్డి ఆరోపించారు. నాల్గో తేదీ వరకు ఓపిక పట్టాలని తమకు సలహా ఇస్తున్నారని అన్నారు. తమ ప్రాణాలు ఎలా రక్షించుకోవాలో తమకు తెలుసనని... పోలీసులకే చంద్రగిరిలో రక్షణ లేదని అన్నారు. సాక్ష్యాధారాలు ఇచ్చినా నానిపై దాడి చేసిన నిందితులను అరెస్టు చేయలేకపోయిన పోలీసులు ప్రివెంటివ్ అరెస్టు పేరుతో తమ వారిని అరెస్టు చేశారని సుధారెడ్డి వాపోయారు. వారి అరెస్టును నిరసిస్తూ తిరుచానూరు పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నాకు దిగారు. తమ వారిని విడిచిపెట్టాల్సిందేనంటూ డిమాండ్ చేశారు. ఈ ధర్నా వద్ద మీడియాతో మాట్లాడిన ఆమె పోలీసులుపై తీవ్ర వ్యాఖ్యులు చేశారు. ' మమ్మల్ని మేం ఎలా రక్షించుకోవాలో మాకు తెలుసు. పోలీసులపై దాడి చేసినా పట్టించుకోవడం లేదు. నాల్గో తేదీ వరకు ఏం చేయలేమని గులాంగిరి చేస్తామని ఎస్పీ చెబుతున్నారు.

## దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శ



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మే 15. (క్విక్ టుడే ) :** దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ నాయక్ గారిని తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పరామర్శించారు. కొద్దిరోజుల క్రితం రవీంద్ర కుమార్ నాయక్ గారి తండ్రి కనిలాల్ నాయక్ స్వర్గస్తులైనరు. నేడు దేవరకొండ మండలం రత్య తండాలో వారి నివాసానికి వెళ్లిన గుత్తా సుఖేందర్ రెడ్డి కనిలాల్ నాయక్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పౌరసరఫరాల శాఖలో ఉద్యోగం చేసి, విరమణ తర్వాత రత్య తండాకు సర్పంచ్ గా పని చేసిన కనిలాల్ నాయక్ గ్రామ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.

## నేడు నన్నూరి అంజిరెడ్డి సంతాప సభ



**నల్లగొండ జిల్లా ప్రతినిధి.మే 15. (క్విక్ టుడే ) :** సిపిఎం సీనియర్ నాయకులు నన్నూరి అంజిరెడ్డి సంతాప సభ గురువారం కె ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ అనిశెట్టి దుప్పలపల్లిలో నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున వెల్లడించారు. బుధవారం ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. గురువారం నిర్వహించనున్న నన్నూరి అంజి రెడ్డి సంతాప సభకు ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని సీతారాం, అతిధులుగా కేంద్ర కమిటీ సభ్యులు చెరుకుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి,నల్లగొండ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి హాజరు కారునట్టు వెల్లడించారు. సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు అందరూ హాజరుకావాలని కోరారు.

## ఏపీ ఎన్నికల్లో 81.86 శాతం పోలింగ్

**ప్రధాన ఎన్నికల అధికారిముకేశ్‌కుమార్ మీనా వెల్లడి**

**అమరావతి,మే15:** ఏపీ ఎన్నికల్లో 81.86 శాతం పోలింగ్ నమోదైందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిముకేశ్‌కుమార్ మీనా తెలిపారు. ఈవీఎంల ద్వారా 80.66 శాతం, పోస్టల్ బ్యాలెట్‌తో 1.2 శాతం పోలింగ్ నమోదైందని చెప్పారు. బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 3500 కేంద్రాల్లో సాయంత్రం 6 గంటలు దాటాక కూడా పోలింగ్ కొనసాగిందని చెప్పారు. ఆఖరి పోలింగ్ కేంద్రంలో రాత్రి 2 గంటలకు ముగిసిందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఈవీఎంలన్నీ 350 స్టాం÷-రగ్ రూముల్లో భద్రపరిచామన్నారు. కొన్నిచోట్ల వర్షం వల్ల పోలింగ్ ఆలస్యమైందని చెప్పారు. అబ్జర్వర్లంతా పరిశీలన చేశారని.. రీపోలింగ్‌పై ఏమీ చెప్పలేదని సీఈవో వివరించారు. గత ఎన్నికలతో పోలిస్తే 2.09 శాతం పోలింగ్ పెరిగిందని మీనా తెలిపారు. 2014లో 78.41 శాతం, 2019లో 79.77 శాతం నమోదైందని చెప్పారు. ఈ ఎన్నికల్లో అత్యధికంగా దర్శి అసెంబ్లీ నియోజకవర్గంలో 90.91 శాతం, అత్యల్పంగా తిరుపతిలో 63.32 శాతం నమోదైనట్లు వివరించారు. లోక్‌సభ స్థానాల్లో అత్యధికంగా ఒంగోలులో 87.06 శాతం, అత్యల్పంగా విశాఖ లోక్‌సభలో 71.11 శాతం పోలింగ్ నమోదైనట్లు సీఈవో చెప్పారు.

## అంగన్‌వాడీ టీచర్ అనుమానాస్పద మృతి

**ములుగు,మే15:** అంగన్వాడీ ఉపాధ్యాయిని హత్యకు గురైన ఘటన ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. సుజాత (48) మండలంలోని కాటాపురంలో అంగన్వాడీ టీచర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. మంగళవారం మధ్యాహ్నం ఆమె విధులు ముగించుకుని తన స్వగ్రామమైన ఏటూరునాగారం బయలుదేరారు. బుధవారం ఉదయం తాడ్వాయి సమీపంలో అడవికి వెళ్లిన తునికాకు కూలీలకు సుజాత మృతదేహం కనిపించింది. సమాచారం అందుకున్న సీఐ శంకర్, ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. మృతురాలి మెడకు స్కార్ఫ్‌ను చుట్టి ఉరి వేసినట్లు గుర్తించారు. సుజాతకు చెందిన నాలుగు తులాల బంగారం, సెల్‌ఫోన్ చోరీకి గురైనట్లు పోలీసులు తెలిపారు. దీనిపై విచారణ చేపట్టినట్లు చెప్పారు.

## ధాన్యం కొనుగోళ్లు జరక్క రైతుల ఆందోళన

**యాదాద్రి భువనగిరి,మే15:** ధాన్యం కొనుగోళ్లు జరగక రైతుల ఆందోళనలు పెరిగిపోతున్నాయి. ఆరుగాలం కష్టపడి, అప్పులు చేసి పంటలు పండిస్తే ప్రభుత్వం కోనుగోలు చేయకపోవడంతో రైతన్నలు ఆగ్రహం చెందారు. కండ్ల ముందే పంటలు పాడవుతున్నా పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన రైతులు కలెక్టరేట్ ఎదుట గిరిజన రైతుల ధర్నా చేపట్టారు. ఈ సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లాలో బుధవారం చోటు చేసుకుంది. జిల్లాలోని భువనగిరి మండలం పచ్చళ్లపాడు తండా గ్రామానికి చెందిన గిరిజన రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట ధర్నాకు దిగారు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి వడ్లు కొనకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## ఏపీ ఎన్నికల్లో 81.86 శాతం పోలింగ్

**ప్రధాన ఎన్నికల అధికారిముకేశ్‌కుమార్ మీనా వెల్లడి**

**అమరావతి,మే15:** ఏపీ ఎన్నికల్లో 81.86 శాతం పోలింగ్ నమోదైందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిముకేశ్‌కుమార్ మీనా తెలిపారు. ఈవీఎంల ద్వారా 80.66 శాతం, పోస్టల్ బ్యాలెట్‌తో 1.2 శాతం పోలింగ్ నమోదైందని చెప్పారు. బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 3500 కేంద్రాల్లో సాయంత్రం 6 గంటలు దాటాక కూడా పోలింగ్ కొనసాగిందని చెప్పారు. ఆఖరి పోలింగ్ కేంద్రంలో రాత్రి 2 గంటలకు ముగిసిందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఈవీఎంలన్నీ 350 స్టాం÷-రగ్ రూముల్లో భద్రపరిచామన్నారు. కొన్నిచోట్ల వర్షం వల్ల పోలింగ్ ఆలస్యమైందని చెప్పారు.

# ఎల్అండ్‌టికి 2 ఫ్లీట్ సపోర్టు నౌకల నిర్మాణం

## రాజకీయ ఒత్తిడే కారణమన్న సిఐటియూ

**విశాఖపట్టణం,మే15** కేంద్ర ప్రభుత్వం రక్షణరంగానికి అవసరమైన 5 ఫ్లీట్ సపోర్టు నౌకలను సుమారు రూ.20 వేల కోట్లతో నిర్మించడానికి విశాఖలో హిందూస్థాన్ షిప్‌యార్డుకు ఆర్డరు ఇచ్చింది. కానీ హిందూస్థాన్ షిప్‌యార్డు యాజమాన్యం ఇందులో 2 ఫ్లీట్ సపోర్టు నౌకల నిర్మాణం రాజకీయ ఒత్తిడితో ఎల్ అండ్ టి కి ఇవ్వడాన్ని సిఐటియు తీవ్రంగా ఖండించింది. ఈ చర్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని సిఐటియు డిమాండ్ చేస్తుందని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్.నరసింగరావు తెలిపారు.బుధవారం విశాఖ జిల్లా సిఐటియు జిల్లా కార్యాలయంలో ప్రెస్‌మీట్ జరిగింది. ఈ ప్రెస్‌మీట్‌లో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కె.ఎం.కుమార్ మంగళం పాల్గన్నారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ?. విశాఖ షిప్‌యార్డుకు పూర్వవైభవం తెచ్చే వర్కు ఆర్డర్లు వచ్చినా వాటిని ప్రైవేట్ ఎల్ అండ్ టి కంపెనీకి నామినేషన్ బేసెస్‌లో అప్పగించడం ప్రమాదకరమన్నారు. దేశంలో విశాఖ షిప్‌యార్డుకు సహజ సిద్ధమైన యార్డు, డ్కెడాక్‌లున్నాయన్నారు. గతంలో 7500 మంది పర్మినెంట్ నైపుణ్య కార్మికులు పనిచేసిన చరిత్ర ఉందని గుర్తు చేశారు. 82 వసంతాలు పూర్తి చేసుకున్న మొట్ట మొదటి నౌక నిర్మాణ సంస్థ హిందుస్థాన్ షిప్ యార్డ్ లిమిటెడ్ అని? ఇప్పటికి సుమారు 200 పైబడి విభిన్న నౌకల నిర్మాణం చేసిన ఘనత షిప్‌యార్డ్‌కు ఉందని వివరించారు. విశాఖ హిందుస్థాన్ షిప్‌యార్డును బలహీనపరిచే విధంగా చైర్మన్ హేమంత్ ఖత్రీ నిర్ణయాలు చేయడం షిప్‌యార్డు అభివఅద్ధికి ఆటంకం అని నరసింగరావు ఆరోపించారు. క్రితం నెల డిఫెన్స్ సెక్రటరీ శ్రీ గిరిధర్ అరమనే షిప్‌యార్డ్ కు విచ్చేసిన సందర్భంగా కార్మికులు 5 ఫ్లీట్ సపోర్టు నౌకల నిర్మాణం చేపడతామని,ఆర్డర్లు ప్రైవేట్ వారికి ఇవ్వకుండా చైర్మన్‌ను ఆదేశించాలని కోరినా యాజమాన్యం, ప్రభుతం ఎల్ అండ్ టికి 2 నౌకల నిర్మాణం అప్పగించే చర్యలు చేపట్టడం గర్హనీయమన్నారు. వెంటనే ఈ చర్యలు నిలుపుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. అంతే కాకుండా రెండు సంవత్సరాల క్రితమే స్లిప్‌వే మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రూ.5 వేల కోట్లు బ్యాంక్ రుణాలు యాజమాన్యం తీసుకున్నది కానీ, మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా నేటికి చర్యలు తీసుకోలేదు అని చెప్పారు.




కానీ, వడ్డీలు మాత్రం ప్రతీనెలా బ్యాంకులకు చెల్లిస్తున్నదన్నారు. కావాలని ఎల్ అండ్ టి కి ఐదు ఫ్లీట్ల నౌకల నిర్మాణం అప్పగించడానికి సిఎండి కుట్ర చేస్తున్నారని ధ్వజమెత్తారు. గత 2 సంవత్సరాల నుండి ఫ్లీట్ సపోర్టు నౌకల నిర్మాణానికి కావాల్సిన మౌలిక సదుపాయాలు ఎందుకు కల్పించలేదో సిఎండి సమాధానం చెప్పాలని నరసింగరావు డిమాండ్ చేశారు. నౌక నిర్మాణానికి అవసరమైన అన్ని తరగతుల ఉద్యోగులు, కార్మికులు, అధికారులు, టెక్నికల్, నాన్ టెక్నికల్ నియామకం చేపట్టాలని కోరారు. ఈ మధ్య కాలంలో చేపట్టిన అధికారుల నియామక విధానంలో మాజీ నేవీ అధికారుల నియామకంలో మేనేజర్ కేడరు చెప్పి ఎజిఎం, జిఎంల వేతనాలు చెల్లించే పద్ధతి కి స్వస్తి పలకాలని అన్నారు. ఇప్పటి చైర్మన్ హేమంత్ ఖత్రితో సహా అనేక మంది నిబంధనలకు విరుద్ధంగా గత చైర్మన్ శరత్ బాబు ఆధ్వర్యంలో అధిక మొత్తంలో జీతాలతో జరిగిన నియామకలపై కాగ్ తప్పుపట్టినా నేటికీ అదే విధంగా నియామకాలు జరపడాన్ని సిఐటియుగా ఖండిస్తూన్నామన్నారు. ఎలాంటి అవినీతికి, ఆశ్రితపక్ష పాతానికి ఆస్కారం లేకుండా నియామకాలు చేపట్టాలని నరసింగరావు డిమాండ్ చేశారు. గత 20 సంవత్సరాలలో షిప్‌యార్డ్‌కు వచ్చిన భారీ వర్క్‌ఆర్డర్‌ను షిప్‌యార్డు ఎందుకు ఉపయోగించు కోలేకపోతున్నదో సిఎండి సమాధానం చెప్పాలని నిలదీశారు. ఈ వర్క్ ఆర్డర్ల ఆధారంగా పూర్వ వైభవానికి పుంజుకునే అవకాశం షిప్‌యార్డుకు వచ్చిందని అన్నారు. సిఎండి తీసుకొనే తప్పుడు నిర్ణయాల వలన షిప్‌యార్డు నాశనం అవుతుందని చెప్పారు. ఈ నేపథ్యంలో ఎఫ్.ఎస్.ఎస్ 5 షిప్పులను, షిప్‌యార్డులోనే కట్టాలని, ఎల్ అండ్ టి, ఎస్.ఇ.డి.ఎస్ కొచ్చిన్ కు, అలాగే ఫిన్కాంటియరీ సంస్థకు కు ఇచ్చిన ఆర్డర్లు వెనక్కు తీసుకోవాలని నరసింగరావు డిమాండ్ చేశారు.

# గెలుపుపై బిజెపి ధీమా !

ఎన్నకలు తుది దశకు చేరుకుంటున్నాయి. నాలుగు విడతల్లో ఎన్నికలు పూర్తయ్యాయి. ఇప్పటికే 270 సీట్లు సాధించామన్న ధీమాను హోంమంత్రి అమిత్ షా చెప్పుకొచ్చారు. తమ లక్ష్యం 400 సీట్లు కావడంతో మిగతా మూడు దశల్లో ఆ లక్ష్యం నెరవేరుతుందన్నారు. అలాగే 75 ఏళ్ల వయో పరిమితి మోడీకి వర్తించదని కూడా చెప్పేశారు. మోడీకి వయసుతో నిమిత్తం లేదని ముందే ప్రకటించారు. అంటే బిజెపి గెలిస్తే 80 ఏళ్ల వరకు ఆయనే ప్రధానిగా ఉంటారని తేల్చేశారు. వేరే పార్టీలో ఇలా ప్రకటించడం అసాధ్యం. బిజెపి ఇద్దరు వ్యక్తుల పెత్తనంలో ఉన్న పార్టీ కనుక..రెండోవాడు అమిత్ షా కనుక వెంటనే ఇలాంటి ప్రకటన చేసేశారు. దీంతో రేపటి ఎన్నికల ఫలితాల తరవాత మోడీయే కొనసాగుతారని స్పష్టం చేశారు. ఎన్‌డి పక్షాలు కూడా ఇదే నిర్ధారణలో ఉన్నారు. మోడీ నాయకత్వంపై ఎవరికీ అనుమానాలు లేవు. ఈ క్రమంలో వారణాసిలో మోడీ అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. బిజెపి పరివారంతో పాటు, పాత మిత్రులు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కూడా హాజరయ్యారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా మోడీ ఎన్‌డిఎ నేతలను ఆహ్వానించడం విశేషం. బిజెపి సొంతంగా 200 సీట్లు కూడా సాధించదన్న విమర్శల నేపథ్యంలో ఎన్‌డిఎ నేతలను పక్కన పెట్టుకోవడం గమనించవచ్చు. ఒకవేళ అత్తెసరు మెజార్టీ వస్తే ఎన్‌డిఎ భాగస్వాములు కీలకంగా మారుతారు. మరోవైపు దేశంలో ఎన్నికలు కీలకదశకు చేరుకున్న వేళ కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి నేతలు దూకుడు ప్రదర్శిస్తున్నారు. రాహుల గాంధీ భారత రాజ్యాంగ ప్రతిని పట్టుకుని ప్రచారం చేస్తున్నారు. రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి చూస్తోందన్న ప్రచారం ఉధృతం చేశారు. రిజర్వేషన్లు ఉండవని హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో బిజెపి పునాదులు కదులుతున్నాయని అంటున్నారు. ఇండియా కూటమిదే అధికారం అని చెబుతున్నారు. ఇక దేశంలో బిజెపి బలాలను సమీక్షిస్తే హిమాచల్ దెబ్బ తరవాత, కర్నాకటలో బిజెపికి ఎదురు దెబ్బ తగిలింది. కర్నాటకలో ఓడినా ఆత్మపరిశీలన చేసుకోలేదు. ఓటమికి ఓటర్లు లేదా..కులాలు, మతాలు కారణం కాదు. కేవలం బిజెపి అహంకారపూరిత రాజకీయాలు మాత్రమే అని గుర్తించలేకపోయింది.. అన్ని రాష్ట్రాల్లో పాగా వేస్తున్నామని.. మళ్లీ కేంద్రంలో అధికారం తమదే అన్న అహంకారంతో బిజెపి నేతలు ప్రజల ఆర్తనాదాలు వినిపించుకోవడలేదు. ప్రజల గురించి ఆలోచిచంచడం లేదు. బిజెపికి ఎందుకు ఓటేయాలో అన్న ఒక్క ప్రశ్న వేసుకుని ఇప్పుడు చర్చించుకోవాలి. ఎందుకు ప్రజలు ఆదరిస్తున్నారో..ఎందుకు తిరస్కరిస్తున్నారో గుర్తించాలి. బిజెపి ఏదో ఒరగబెడుతుందన్న భ్రమలో ఆదరించారు. ఏమీ ఒరగబెట్టడం లేదన్న సందర్భంలో ఓడిస్తున్నారు. అందుకే కర్నాటకలో బిజెపి మీద కసితో కాంగ్రెస్‌కు ఓటేశారు. ఆ తరవాత తెలంగాణలో కూడా అలాగే చేశారు. కాంగ్రెస్ ఏదో ఉద్ధరిస్తుందన్న భ్రమతో కాకుండా..బిజెపిపై కోపంతో ఓటేశారు. అధికర ధరలు, పెట్రో,



గ్యాస్ ధరల పెంపు, నిరుద్యోగ సమస్య, జిఎస్టీ వంటి భారాలపై ఎక్కడా చర్చ చేయడం లేదు. 400 సీట్లు గెలిస్తే ఈ సమస్యపై చర్చిస్తామని బిజెపి మిత్రద్వయం ఎక్కడా చెప్పడం లేదు. గతంతో పోలిస్తే కాంగ్రెస్‌ను విమర్శించడంతోనే ప్రచారం ముగించేస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య గురించి ఆలోచన చేయడం లేదు. ప్రజలు ఏమనుకుంటున్నారో కూడా గమనించడం లేదు. వీటిపై పరిశీలన చేయడం అవసరం అన్న ధోరణి కానరావడం లేదు. ప్రజల సమస్యలపై చర్చించని పాలకులు తమకు వద్దు అన్న ధోరణిలో కర్నాటక ప్రజలు ఓ హెచ్చరిక చేశారు. ఆ తరవాత కెసిఆర్ తీరుకు నిరసనగా తెలంగాణలో కూడా ఇలాంటి తీర్పే ఇచ్చారు. ఇది ఒక్క బిజెపికే కాదు..ఆయా రాష్ట్రాల్లో పాలన చేస్తున్న అందరికి వర్తిస్తుంది. ప్రజలు తమకు అవకాశం వచ్చినప్పుడే ఉపయోగించుకుంటారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇప్పుడు ఇవే అంశాలపై నిలదీస్తున్నారు. ఇడి, సిబిఐలు దాడులు చేసి కేసులు నమోదు చేసి, నేతలను లోపల వేస్తున్నా..గత పదేళ్లలో ఒక్క అవినీతి కేసుల్లో ఒక్కటైనా తేల్చలేదు. ఒక్కరిపైనా శిక్షపడలేదు. నిజంగానే అవినీతి, అక్రమాలపై కేసులు పెట్టాల్సి వస్తే బిజెపి నుంచే మొదలు పెట్టాలి. కర్నాటకలో అక్రమాలకు పాల్పడ్డ వారిపైనా కేసులు పెట్టాలి. ఆదానీ అంబానీ వ్యవహారంలో మోడీ నిజాయితీని నిగ్గు తేల్చాలి. ప్రభుత్వరంగ సంస్థల అమ్మకాలపై చర్చ పెట్టాలి. సాగుచట్టాలను తీసుకుని వచ్చినప్పుడు కూడా మోడీ నిరంకుశంగా వ్యవహరించారు. బహుశా నియంతల పాలనలో కూడా ఇంతగా దారుణాలు జరిగి ఉండవు. ప్రజాస్వామ్యం లో నియంతృత్వం పనికారాదు. తెలంగాణ, ఎపిల్లోనూ పాలకలు నియంతలుగా మారారు. వేధింపులతో ప్రత్యర్థులను దెబ్బతీసే కుట్రలకు పాల్పడ్డారు. ఫలితంగగా తెలంగాణలో కెసిఆర్ నియంతృత్వాన్ని ప్రజలు ఓటుతో దెబ్బకొట్టారు. ఇవన్నీ గమనించి పాలకులు ముందుకు సాగాల్సి ఉంటుంది. ప్రజలు ప్రతీకార రాజకీయాలను ప్రజలు సహించబోరని గుర్తించాలి. ఇకపోతే భారత్‌ను బ్రహ్మాండంగా నడిపిస్తున్నామని బాకాలు ఊదుకుంటున్న బిజెపి నేతలు తమ విధానాలు పునసస్సమీక్షించుకోవాల్సిందే. ప్రజలు కోరుకుంటున్నదేదో గుర్తించాలి. ప్రజలకు భారంగా మారిన జిఎస్టీ, పెట్రో, గ్యాస్ ధరలను తగ్గించాలి. ఉచిత పథకాలను అటకెక్కించాలి. కుట్ర రాజకీయాలు పక్కన పెట్టాలి. భారతీయ జనతా పార్టీలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్దరించాలి. మోడీ తన నిరంకుశ విధానాలను పార్టీలో చర్చించే అవకాశం ఇవ్వాలి. అదానీ.. అంబానీలకు లక్షల కోట్లు కట్టబెట్టేస్తున్నారని.. దర్యాప్తు సంస్థల్ని విపరీతంగా వాడేస్తున్నారని.. వ్యవస్థల్ని నిర్వీర్యం చేస్తున్నారన్న ఆరోపణలు మోడీ మీద అభిమానాన్ని కాస్తా దెబ్బతీస్తోంది. ఇవన్నీ గుర్తించకుంటే పుట్టి మునగడం ఖాయం.మరో మూడు దశల ఎన్నికలకు కీలకంగా ఉన్న తరుణంలో బిజెపి స్పష్టమైన ఆర్థిక విధానాలు ప్రకటించాలి. ఎదుటి పక్షాలపై విమర్శలు పక్కన పెట్టి ఈ పక్షం రోజులు ప్రజలకు పారదర్శక విధానాలపై ప్రకటనలు చేస్తే మంచిది.

# ఎన్నికల అనంతర ఘటనలు దారుణం

## దారుణాల వెనక ఎవరున్నా కఠినంగా శిక్షించాలి

**అమరావతి,మే15:** ఓటరు తీర్పు ఇవిఎంలలో నిక్షిప్తమైంది. ఫలితాల వెల్లడి వరకు సంయమనం పాటించడం ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరి ముఖ్య బాధ్యత. ఎన్నికల అనంతరం ఘర్షణలు వాంఛనీయం కాదు. ఏ పార్టీ వారైనా ఇలాంటి ఘటనలతో ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీయరాదు. దాడులు, దహనాలు, తగులబెట్టడాలు క్షమించరాని నేరం. ఇందులో ఏ పార్టీ వారు ఉన్నా కఠినంగా శిక్షించాల్సిందే. గతంలో ఎప్పుడూ లేనంతగా ఎపిలో సుమారు 82శాతం పోలింగ్ జరగడం విశేషం. అలాగే సంక్రాంతి పండగకు తరలివచ్చినట్లుగా ఓటర్లు ఎక్కడెక్కడి నుంచో తరలివచ్చి ఓటేసి, ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటారు. రాష్ట్రంలో భిన్న వాతావరణం ఉందని, చాలా చోట్ల తీవ్ర ఎండలు లేదంటే పిడుగులతో కూడిన వానలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసింది. అయినప్పటికీ, పోలింగ్ కేంద్రాల వద్ద సరైన సదుపాయాలు లేకున్నా... ప్రతికూల పరిస్థితులను అధిగమించి ఓటర్లు ఉత్సాహంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవడం గమనించాం. ప్రజల్లో ప్రజాస్వామ్యం పట్ల ఉన్న విశ్వాసాన్ని, గౌరవాన్ని, చైతన్యాన్ని ఇది తెలియజేస్తుంది. ఎన్నికల యజ్ఞంలో కీలక ఘట్టమైన పోలింగ్ సోమవారం పూర్తయింది. ఆంధప్రదేశ్‌లోని 25 లోక్‌సభ, 175 శాసనసభ స్థానాల్లో కొన్ని హింసాత్మక సంఘటనలు, అక్కడక్కడ కొద్దిపాటి ఉద్రిక్తతలు మినహా ఓటింగ్ సజావుగా జరిగింది. అయితే ఎన్నికల అనంతర హింస కూడా ఆందోళన కలిగిస్తుంది. ఇలాంటి ఘటనలు మంచిది కాదు. ప్రజాస్వామ్యంలో ప్రజలు, పార్టీలు సంయమనంతో ఉండాలి. ఎక్కడా రీపోలింగ్ అవసరం ఉండకపోవచ్చని ఎన్నికల సంఘం ప్రాథమికంగా పేర్కొన్నట్లుగానే జరిగింది.

(మొదటి పేజీ తరువాయి)

## పంద్రాగస్టులోగా రుణమాఫీ చేసి

అక్రమాలకు పాల్పడే రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి పదేళ్లు పూర్తికావస్తున్నందున.. ఆంధ్రప్ర దేశ్‌తో విభజన సమస్యలన్నింటినీ పరిష్కరిం చుకుం దామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇందుకోసం ఉద్యోగుల కేటాయింపు దగ్గర్నుంచి.. ఆస్తులు, అప్పుల పంపిణీకి సంబం ధించిన పెండింగ్ అంశాలన్నింటిపైనా నివేదిక తయారు చేయా లని అధికారులను ఆదేశించారు. బుధవారం మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సచివాలయంలో సమావేశమై ఈ అంశంపై చర్చించారు. విభజన చట్టంలోని షెడ్యూలు 9, షెడ్యూలు 10లో ఉన్న కార్పొరేషన్లకు సంబంధించిన ఆస్తులు, అప్పుల పంపిణీ ఇంకా పూర్తి కాకపోవడం, పలు అంశాలపై రెండు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదరని నేపథ్యంలో ఇప్పటివరకు చేసిన ప్రయత్నాలపై ముఖ్యమంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు.

## ఓటు బ్యాంక్ రాజకీయాలకు నేను దూరం

ముఖ్యమంత్రిగా ఉన్నారు. తన ప్రత్యర్థులు ముస్లిం వర్గంలో తన ప్రతిష్ఠను దెబ్బతీశారని దుయ్యబట్టారు. 'చిన్నప్పుడు మా ఇంటి చుట్టుపక్కల ఎన్నో ముస్లిం కుటుంబాలు ఉండేవి. మా ఇంట్లో కూడా మిగతా పండగలతో పాటు ఈద్ కూడా నిర్వహించేవాళ్లం. ఈద్ రోజున మా ఇంట్లో వంట చేసుకునేవాళ్లం కాదు. ఆ వర్గానికి చెందిన కుటుంబాలే మాకు ఆహారం తెచ్చిఇచ్చేవి. అలాగే మొహర్రంలోనూ భాగమయ్యేవాళ్లం. అలాంటి ప్రపంచంలో నేను పెరిగాను. నా స్నేహితుల్లో చాలా మంది ముస్లింలు ఉన్నారని వెల్లడించారు. అలాగే ఈ ఎన్నికల్లో ఆ వర్గం నుంచి ఓట్లు పడతాయా? అని ప్రశ్నించగా..ఈ దేశ ప్రజలు తనకు ఓటు వేస్తారని సమాధానం ఇచ్చారు. హిందూ-ముస్లిం అంటూ తేడా చూపడం ప్రారంభించిన రోజు.. ప్రజాజీవితంలో ఉండే అర్హత తనకు ఉండదన్నారు. అలాంటి తేడా ఎన్నటికీ చూపనంటూ ప్రతిజ్ఞ చేశారు. కొద్దిరోజుల క్రితం రాజస్థాన్‌లో ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ మోదీ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశం అయ్యాయి. 'ప్రజల వద్ద ఉన్న బంగారంతో సహా సంపద మొత్తం సర్వే చేసి అందరికీ సమానంగా 'పునఃపంపిణీ' చేస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో చెప్పింది.

## రైతులపై ఇంత నిర్లక్ష్యమా

రైతులు ఆందోళన చెందుతున్నా చీమకుట్టినట్లుగా లేదన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలుపై రైతులు నిరసన వ్యక్తం చేస్తున్నారన్నారు. ధాన్యం కొనుగోళ్ల పై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని మండిపడ్డారు. తరుగు పేరుతో క్వింటాల్‌కు మూడు కేజీలు తీస్తున్నారని.. రైతులకు అన్యాయం చేయొద్దని డిమాండ్ చేశారు. రైతులకు అన్యాయం చేస్తే బీఆర్ఎస్ రోడ్డెక్కి ఆందోళన చేస్తుందని హెచ్చరించారు. గతంలో తరుగుపై కాంగ్రెస్ చేసిన ఆరోపణలు ఇప్పుడు ఎందుకు పట్టించుకోరని అన్నారు. ఇకపోతే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో నాలుగు సార్లు బీఆర్ఎస్ మాత్రమే గెలిచిందని తెలిపారు. కేసీఆర్‌కు బలాన్ని చేకూర్చేలా గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో రాకేష్ రెడ్డిని గెలిపించాలని కోరారు. మెగా డీఎస్సీ దగా అయిందన్నారు. ఉద్యోగాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలు తానే ఇచ్చినా అని రేవంత్ రెడ్డి అబద్దాలు చెబుతున్నారన్నారు. ప్రశ్నించే గొంతు.. పార్టీ ఉంటేనే ప్రభుత్వం ఉద్యోగాలను భర్తీ చేస్తుందన్నారు. ఒక బ్లాక్ మెయిలర్‌ను కాంగ్రెస్ పార్టీ పోటీలో పెట్టిందని వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే నల్గొండలో నయీమ్ లాంటి వ్యక్తిని తయారు చేసినవాళ్ళం అవుతామన్నారు. ఉద్యోగులను ముఖ్యమంత్రి నిందించటం సరికాదన్నారు. ముఖ్యమంత్రి దిక్కుమాలిన మాటలు మాట్లాడొద్దంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఓటమి భయంతోనే ఎపిలో అల్లర్లు

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

**న్యూఢిల్లీ,మే15:** ఏపీలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని.. ఎన్డీఏ కూటమి గెలుస్తుందని కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.ఏపీలో అల్లర్లపై కఠినంగా వ్యవహరించాలని హెచ్చరించారు. ఏపీలో కొంత నిరాశ, నిస్పృహ ఉండొచ్చని.. అందుకే అల్లర్లు జరిగి ఉండొచ్చని తెలిపారు. తెలంగాణలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని చెప్పుకొచ్చారు. ప్రజల్లో మార్పు రావడంతో అభ్యర్థులు గొడవకు దిగారని అన్నారు. ప్రజలు ఎవరు రిజర్వేషన్ల అంశాన్ని నమ్మలేదని చెప్పారు. నామినేషన్ ఉపసంహరణ తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ మాటలు నమ్మలేదన్నారు. కాంగ్రెస్ గుర్తు మారిపోయిందేమో.. ప్రజలు ఆ పార్టీ గుర్తు గాడిద గుడ్డు అని అనుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కేంద్రంలో మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో తెలంగాణలో ఆర్థిక సంక్షోభం ఏర్పడుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయలేని పరిస్థితిలో కాంగ్రెస్ ఉందన్నారు. ప్రతి ఇంటికి కరపత్రం వెళ్లిందని.. 100 రోజుల్లో అన్ని అమలు చేస్తామని చెప్పారు.

## పోలింగ్ సరళి మాకే అనుకూలం

ఎలా మనుగడ సాగిస్తుందని అన్నారు. బీజేపీకి బలం ఉన్న చోట తమ అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా ఆపి ఏజెంట్లను మభ్యపెడుతున్నారని అన్నారు. హైదరాబాద్ బీజేపీ అభ్యర్థి బురఖాపై కన్నేశారని గుర్తు చేశారు. దేశానికి ఎన్నో ఇచ్చామని చెబుతూ బీజేపీ నేతలు రాజ్యాంగాన్ని మార్చేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. 'గాంధీజీ స్వాతంత్ర్యం తెచ్చారు, నెహ్రూజీ ప్రజాస్వామ్య నిర్మాణాన్ని సృష్టించారు.. బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని అందించారు..'అని అన్నారు. బీజేపీ నేతలు రాజ్యాంగాన్ని మార్చాలని మాట్లాడుతున్నా మోదీ మౌనంగా కూర్చున్నారని, అలా మాట్లాడటం దేశద్రోహమని అనలేదని ఆరోపించారు

## పదిరోజులపాటు థియేటర్ల బంద్

థియేటర్లు బంద్ కానున్నాయి. ఆక్యుపెన్సీ తక్కువ ఉండటంతో తెలంగాణ రాష్ట్రంలో సింగిల్ స్క్రీన్ థియేటర్ల యాజమాన్యాలు తాత్కాలిక విరామం ప్రకటించాయి. శుక్రవారం నుంచి పది రోజులపాటు షోలు వేయవద్దని తెలంగాణ థియేటర్స్ అసోసియేషన్ నిర్ణయం తీసుకుంది. ఎన్నికలు అలాగే ఇతర కారణాలతో ఇటీవల పెద్ద సినిమాలు రిలీజ్ కావడం లేదు. దీంతో సినిమా హాళ్ళకు వచ్చే ప్రేక్షకుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. నగరాలతో పోలిస్తే పట్టణాలు అలాగే మండలాలలో ఇది మరింత దారుణంగా ఉందంటూ.. తెలంగాణ థియేటర్స్ అసోసియేషన్ ఈమేరకు నిర్ణయం తీసుకుంది.

## తెలంగాణలో ....

భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, నాగర్ కర్నూలు జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. గత ఏడాదిలా కాకుండా ఈసారి తెలుగు రాష్ట్రాలను గట్టిగా పలకరిస్తామంటున్నాయి నైరుతి రుతుపవనాలు. విపరీతమైన ఎండలు ఉక్కపోతతో అల్లాడిన ప్రజలకు వాతావరణ శాఖ చల్లని కబురు అందించింది. ఈ ఏడాది ముందుగానే నైరుతి పలకరిస్తుందంటోంది.

## శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం సప్తమి వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజ్గిరి** ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కళ్యాణ్ నగర్ లో గల శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం సప్తమి వార్షికోత్సవ కార్యక్రమానికి మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలో పాల్గొని అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ యొక్క కార్యక్రమంలో శ్రీ లక్ష్మీగణపతి దేవాలయ కమిటీ సభ్యులు శ్రీమన్నారాయణ, శ్యాంసుందర్, రామచంద్రమూర్తి, భాస్కరరావు, వెంకటరమణ, రాధాకృష్ణ ,భీమశంకర్ , శివరామకృష్ణ, కళ్యాణ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, మరియు జవహార్ నగర్ మున్సిపల్ కార్పొరేటర్ మురుగేష్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఉపేందర్ రెడ్డి, చిన్న యాదవ్, నవీన్ యాదవ్, సూర్య ప్రకాష్, అరుణ్ తేజ రావు, శ్రీధర్, భరత్, వైశాలి, సూర్య కుమారి, రజిత, కవిత, స్థానిక కాలనీవాసులు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## తోటి మాలదారుడికి అండగా నిలబడ్డ అయ్యప్ప భక్తులు



**మల్కాజ్గిరి..** మల్కాజిగిరి నియోజకవర్గం మిర్జాల్ గూడ కి చెందిన కిషోర్ చారి, గతంలో రెండు కిడ్నీలు పాడవడంతో, గత సంవత్సరం జీవన్ దారా ద్వారా ప్రభుత్వ సహకారంతో ఒక కిడ్నీను అమర్చుకోవడం జరిగింది. ఒక కిడ్నీ అమర్చాక కూడా తరచూ కిడ్నీ సమస్య వల్ల అనారోగ్య పాలవుతున్నాడు. గత పది రోజుల ముందు, ఔషధాలు వికటించి అపస్మారిక స్థితిలోకి వెళ్లడంతో నిమ్స్ హాస్పత్రిలో కిషోర్ సతీమణి చేర్చడం జరిగింది. గురు స్వామి అరవింద్ రెడ్డి కిషోర్ చారి వైద్య ఖర్చుల కోసం ఇబ్బంది పడుతున్న విషయాన్ని శ్రీ ధర్మశాస్త్ర సేవా సమాజం ప్రతినిధి కుమ్మరి రాజుకు తెలియజేయడంతో, సదర విషయాన్ని శ్రీ ధర్మశాస్త్ర సేవా సమాజం, మల్కాజ్గిరి అయ్యప్ప సేవా సంఘం, అయ్యప్ప సేవా సమితి వినాయక నగర్, గ్రూప్ లలో కిషోర్ చారి విషయాన్ని తెలుపుతూ అతని వైద్యానికి సహాయం కోరారు. మానవతా దృక్పథంతో మూడు గ్రూప్ ల నుండి 32 మంది అయ్యప్ప భక్తుల 26062 రూపాయలు విరాళంగా అందించారు, బుధవారం నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కిషోర్ చారి కి సేకరించిన విరాళాన్ని అందజేయడం జరిగింది. తన వైద్యానికి సహాయం అందజేసిన అయ్యప్ప భక్తులందరికీ కిషోర్ చారి వారి సతీమణి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి రాజు, విగ్నేశ్వర్ గౌడ్, మహమ్మద్ రషీద్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను గెలిపించాలి

**ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు కార్యకర్త కంకణం కట్టుకోవాలి**
**మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలుపుకు సహకరించాలి**
**ములకలపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ పిలుపు**



**ములకలపల్లి మే 15 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండల కేంద్రంలో బుధవారం రోజు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్ మాట్లాడుతూప్రశ్నించే గొంతుక నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి,గత ప్రభుత్వంలో జరిగిన అరాచకలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు నుంచి నిజమైన జర్నలిస్టుగా ప్రజలకు వివరించిన తీన్మార్ మల్లన్న ను కాంగ్రెస్ పార్టీ గుర్తించి, ఖమ్మం నల్గొండ వరంగల్,కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమించడం చాలా సంతోషకరమైన విషయం అని. దీనిలో భాగంగానే ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో అశ్వారావుపేట నియోజకవర్గ ములకలపల్లి మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఉన్న పట్టభద్రులను గుర్తించి ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు కార్యకర్త సైనికుల పనిచేస్తూ తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఎమ్మె ల్సీ ఓట్లు వేసే విధంగా సహకరించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ములకలపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ పిలుపునిచ్చారు.

## తానూర్ లో కుక్కల దాడిలో ఇద్దరికీ గాయాలు



**తానూర్ మే 15 :** కుక్కల దాడిలో ఇద్దరు వ్యక్తులకు గాయపడిన ఘటన బుధవారం తానూర్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మండల కేంద్రానికి చెందిన శ్రీనివాస్,నావబాది లో కేబుల్ పని చేస్తున్న క్రమంలో,అతనితో పాటు భూమన్న బస్టాండ్ సమీపంలో కుక్కలు దాడి చేసినట్లు స్థానికులు తెలిపారు. గాయపడిన వారిని తానూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గ్రామంలో తరచూ కుక్కల దాడులు జరుగుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని అవేదన వ్యక్తం చేస్తున్నారు. కాక గత వారం రోజుల క్రితం దేవరోల్ల లక్ష్మణ్ కు ఓ కోతి వెంబడించి కరిచి గాయం చేసింది. గ్రామంలో కోతుల కుక్కల కట్టడి చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

# దోమ కాటు కట్టడితో డెంగ్యూ వ్యాధి దూరం !

### (16 మే "జాతీయ డెంగ్యూ నివారణ దినం" సందర్భంగా)

అత్యంత ప్రమాదకర డెంగ్యూ వ్యాధి పట్ల సంపూర్ణ అవగాహన, వ్యాధి నివారణ పట్ల పరిజ్ఞానం, వ్యాధి చికిత్స మార్గాలు లాంటి అంశాలను సామాన్య ప్రజలకు అవగాహన కలిగించాలనే లక్ష్యంతో భారత ప్రభుత్వ వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ నేతృత్వంలో ప్రతి ఏట 16 మే రోజున 'జాతీయ డెంగ్యూ నివారణ దినం ( నేషనల్ డెంగ్యూ డే)' పాటించుట ఆనవాయితీగా మారింది.

జాతీయ డెంగ్యూ దినం-2024 నినాదంగా "రేపటి తరాన్ని పరిరక్షించుటలో డెంగ్యూ నివారణ మన కర్తవ్యం" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు. భారత దేశవ్యాప్తంగా విస్తరించిన డెంగ్యూ వైరల్ వ్యాధి ఆడ 'ఏడస్ ఎజిప్టి' రకమైన దోమకాటుతో సంక్రమిస్తున్నది. ఈ వ్యాధికి 4 రకాల (డెంగ్యూ వైరస్-1 నుంచి డెంగ్యూ వైరస్-4 వరకు) స్టీరియోటైప్ వైరస్‌లు కారణమని తెలుస్తున్నది.




**డెంగ్యూ వ్యాధి ప్రాణాంతకం:**

2017లో దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో అత్యధిక డెంగ్యూ కేసులు నమోదు అయ్యాయని, 2021లో ఒక్క పంజాబ్‌లోనే అత్యధికంగా 16,129 డెంగ్యూ కేసులు బయట పడ్డాయని గణాంకాలు తెలుపుతున్నాయి. చికిత్సతో నయం చేయగల డెంగ్యూ వ్యాధి రెండవ సారి సోకితే ప్రాణాంతకంగా మారవచ్చు. దోమకాటు అనంతరం 3-14 రోజుల్లో డెంగ్యూ వ్యాధి లక్షణాలు బయట పడతాయి. డెంగ్యూ వైరస్‌కు సరైన ఆంటీ-వైరల్ ఔషధాలు లేనప్పటికీ తొలి దశలో గుర్తిస్తే చికిత్స సులభం అవుతుంది. డెంగ్యూ రోగులు చికిత్స సమయంలో ద్రవ ఆహారం విధిగా తీసుకోవాలని సూచిస్తున్నారు. దోమ కాటుతో డెంగ్యూతో పాటు మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, జీకా అంటువ్యాధి లాంటివి వస్తాయని మనకు తెలుసు. ప్రపంచవ్యాప్తంగా 15 జూన్ రోజున 'అంతర్జాతీయ డెంగ్యూ వ్యతిరేక దినం' పాటించబడుతున్న విషయం మనకు తెలుసు.

**డెంగ్యూ వ్యాధి లక్షణాలు:** డెంగ్యూ వ్యాధి సోకిన రోగుల్లో అధిక జ్వరం, తలనొప్పి, కండర కీళ్ళ నొప్పులు, ఆకలి మందగించడం, వాంతులు, రక్తస్రావం, బిపి తగ్గడం, ప్లేట్లెట్లు పడిపోవడం, అలసట (ఫాటిగ్యూ), దురద దద్దుర్లు (రాషెస్), కంటి వెనుక నొప్పి లాంటి రోగ లక్షణాలు కలుస్తాయి. రక్త పరీక్షల ద్వారా వ్యాధి నిర్ధారణ చేస్తారు.

**నియంత్రణ మార్గాలు:**

గృహ పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త పడాలి. నీటి పాత్రలకు మూతలు పెట్టాలి. కుటుంబ సభ్యులు శరీరం పూర్తిగా కప్పేలా దుస్తువులు ధరించాలి. దోమ తెరలు, దోమలను వికర్శించే ఔషధాలు వాడాలి. దోమలు దరి చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. డెంగ్యూ నివారణ, నియంత్రణ ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని తెలుసుకోవాలి. దోమల తావులను గుర్తించి నాశనం చేయడం, దోమ కాటు నుంచి స్వయం రక్షణ పొందడం, తొలి దశలోనే గుర్తించడం, దోమల నియంత్రణకు తగు చర్యలు తీసుకోవడం మరువరాదు. డెంగ్యూ లాంటి పలు వ్యాధుల నియంత్రణకు, రోగ నిరోధకశక్తి పెరుగుదలకు ధ్యానం, ప్రాణాయామం, శారీరక వ్యాయామం, యోగా, పోషకాహారం తీసుకోవడం లాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.

ప్రపంచవ్యాప్తంగా 40 కోట్ల డెంగ్యూ కేసులు నమోదు అవుతున్నాయని డబ్ల్యూహెచ్‌ఓ ప్రకటిస్తున్నది. దాదాపు 50 శాతం ప్రపంచ జనాభా డెంగ్యూ ముంగిట నిలిచి ఉన్నదని గమనించాలి. "డెంగ్యూ నివారణకు చేయి చేయి కలుపుదాం" అనే నినాదంతో ప్రాణాంతక వ్యాధి కట్టడికి తగు జాగ్రత్తలు తీసుకుందాం. మనల్ని దోమ కాటు వేయక ముందే మనమే దోమలను ఖతం చేద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

## పార్లమెంట్ ఎన్నికల్లో కృషిచేసిన మండల కాంగ్రెస్ నాయకులు అందరికీ కృతజ్ఞతలు తెలిపిన అశ్వరావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతే బానోత్ భీముడు నాయక్



**అన్నపురెడ్డిపల్లి మే 15 //** బుదవారం అశ్వారావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బానోతు భీముడు నాయక్ తన స్వగ్రామం అన్నపురెడ్డిపల్లి లో మిడియ తో మట్లడుతు సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి విజయం కోసం ఎంతో కష్టపడి పనిచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని బలపరిచిన సిపిఎం, సిపిఐ టీడీపీ, పార్టీలకు నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరునా హృదయపూర్వక అభినందనలుతెలియజేస్తున్నాను. అని వారు పేర్కొన్నారు. అదేవిధంగా మే 27వ తారీఖున నల్గొండ -ఖమ్మం -వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీఉప ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకై మనమందరం మరో యుద్ధానికి సన్నద్ధం కావాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపుకై మండల నాయకులు, కార్యకర్తలు, ప్రతి ఒక్కరూ కలసికట్టుగా పని చేసి భారీ మెజార్టీతో గెలిపించాలని తెలియపరిచారు.

## పానుగంటి సత్యం ని, తెలంగాణా శీను ను మరియు యార్లగడ్డ శేఖర్ పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా



**దమ్మపేట మే 15** అశ్వారావుపేట(నియోజకవర్గం),దమ్మపేట టౌన్ లో అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పర్యటించారు ముందుగా దమ్మపేట టౌన్ బిఆర్స్ పార్టి అధ్యక్షులు యార్లగడ్డ బాబు కుమారుడు యార్లగడ్డ శేఖర్ ఇటీవలే ప్రమాదవశాత్తు కిందపడి చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శించారు అనంతరం సీనియర్ నాయకులు పానుగంటి సత్యం ని వారి నివాసానికి వెళ్ళి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొనిపరామర్శించారు అనంతరం తెలంగాణ ఉద్యమ నాయకుడు గాజుబోయిన శ్రీను(తెలంగాణ శ్రీను) ని వారి నివాసానికి వెళ్ళి అధైర్య పడొద్దని అండగా నేను మరియు బిఆర్ఎస్ పార్టి ఎప్పటికీ ఉంటుందని ఎలాంటి సమయంలో ఇబ్బంది అనిపించినా వెంటనే తనకు నేరుగా ఫోన్ చెయ్యమని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో దారా యుగంధర్,అబ్దుల్ జిన్నా,బెక్కం వెంకటేశ్వరరావు,మాజి సర్పంచ్ రాజు,వీరంకి రావు,యార్

## పేరుకే పారిశుద్ధ కార్యక్రమం కానరాని కార్యదర్శులు పనితనం

### పాపకొల్లులో డంపింగ్ యార్డ్ ను తలపిస్తున్న వీధి



**జూలూరుపాడు మే, 15:** జూలూరుపాడు మండలం గ్రామపంచాయతీలలో ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమాన్ని ప్రారంభి ంచిన అధికారులు క్షేత్రస్థాయిలో ఆచరణలోకి తీసుకురాలేక పోతు న్నారు. ఈ కార్యక్రమాన్ని స్వయం గా జిల్లా కలెక్టర్ పర్యవేక్షిస్తున్న అధికారుల పనితీరులో మాత్రం నిర్లక్ష్యమే అనడానికి పల్లెల్లోని రోడ్ల పక్కనే చెత్త చెదారం, రోడ్లు డ్రైనేజీలు అద్దం పడుతున్నాయి. మండలంలోని పాపకొల్లు పంచాయతీలో రోడ్లు పక్కన చెత్త చెదారం వేయడంతో డంపింగ్ యార్డ్ ను తలపిస్తున్నాయి. జూలూరుపాడు మండల కేంద్రంలో వర్షం పడితే చాలు వర్షపు నీరు మురుగునీరు డ్రైనేజీలు ఉన్న రోడ్ల పైనే ప్రవహిస్తున్నాయి. డ్రైనేజీల మీద కట్టడాలు కట్టి డ్రైనేజీ ని ఆక్రమించడంతో వర్షపు నీరు వీధుల్లో మురుగునీరు మొత్తం రోడ్ల మీద ప్రవహిస్తున్నాయి. మండలంలో దాదాపు అన్ని గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. గ్రామాల్లో సర్పంచులు లేక పాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. ఇప్పుడు పల్లెల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్న నేపథ్యంలో ప్రత్యేక అధికారి తన శాఖపరమైన విధులు నిర్వహిస్తూ, పంచాయతీల్లో వారి పనితనం చూపించలేకపోతున్నారు. ఇకనైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి పడకేసిన పంచాయతీ పాలన వ్యవస్థను గాడిలో పెట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ప్రధాని మోడీ నామినేషన్ కార్యక్రమం

**అమరావతి,మే15:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నామినేషన్ కార్యక్రమానికి తమను ఆహ్వానించినందుకు జనసేనాని పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. దేశంలో అత్యంత పవిత్ర పుణ్య క్షేత్రం, శైవ క్షేత్రమైన వారణాశిలో నరేంద్ర మోదీ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనడానికి నన్ను ఆహ్వానించినందుకు నా కృతజ్ఞతలని అన్నారు. ముఖ్యంగా కాశీలోని విశ్వేశ్వరునికి అభిషేకం, ఆ దివ్య క్షేత్రం సందర్శనకు సహకారం అందించిన బీజేపీ ఉత్తరప్రదేశ్ శాఖ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. అలాగనే తన పర్యటన భక్తిపూర్వకంగా సాగడానికి వెన్నంటి ఉన్న యూపీ రాష్ట్ర అటవీ శాఖా మంత్రి అరుణ్ కుమార్ సక్సేనాకు పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా ధన్యవాదాలు చెప్పారు. బీజేపీ నాయకత్వానికి, ఉత్తర్‌ప్రదేశ్ అటవీశాఖ మంత్రి అరుణ్ కుమార్ సక్సేనాకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలియజేశారు. కాగా.. వారణాసి లోక్‌సభ అభ్యర్థిగా ప్రధాన మంత్రి మోదీ మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, 12 రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. ఎన్డీయే భాగస్వామ్య పార్టీ టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్, కూటమి నేతలు నామినేషన్ కార్యక్రమానికి హాజరయ్యారు.

## అంగన్‌వాడీ టీచర్ అనుమానాస్పద మృతి

**ములుగు,మే15:** అంగన్వాడీ ఉపాధ్యాయిని హత్యకు గురైన ఘటన ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. సుజాత (48) మండలంలోని కాటా పురంలో అంగన్వాడీ టీచర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. మంగళవారం మధ్యాహ్నం ఆమె విధులు ముగించుకుని తన స్వగ్రామమైన ఏటూరునాగారం బయలుదేరారు. బుధవారం ఉదయం తాడ్వాయి సమీపంలో అడవికి వెళ్లిన తునికాకు కూలీలకు సుజాత మృతదేహం కనిపించింది.



## ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను గెలిపించాలి

### ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు కార్యకర్త కంకణం కట్టుకోవాలి

**ములకలపల్లి మే 15 :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గ ములకలపల్లి మండలంమొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలుపుకు సహకరించాలియూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాయిలనర్సి పిలుపుప్రశ్నించే గొంతుక నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి,గత ప్రభుత్వంలో జరిగిన అరాచకలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు నుంచి నిజమైన జర్నలిస్టుగా ప్రజలకు వివరించిన తీన్మార్ మల్లన్న ను కాంగ్రెస్ పార్టీ గుర్తించి, ఖమ్మం నల్గొండ వరంగల్,కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమించడం చాలా సంతోషకరమైన విషయం అని. దీనిలో భాగంగానే ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఉన్న పట్టభద్రులను గుర్తించి ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు కార్యకర్త సైనికుల పనిచేస్తూ తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఎమ్మెల్సీ ఓట్లు వేసే విధంగా సహకరించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు దమ్మపేటమండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిల. నర్సింహారావు(నర్సి ) పిలుపునిచ్చారు.

# హార్దిక్ కోసం గంభీర్-పీటర్సన్ గొడవ

## ముదురుతున్న వివాదం



ముంబై ఇండియన్స్ నయా కెప్టెన్ హార్దిక్ పాండ్యకు మద్దతు ఇస్తూ గౌతమ్ గంభీర్ తనపై చేసిన ఘాటు వ్యాఖ్యలకు ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ కెవిన్ పీటర్సన్ స్పందించాడు. గంభీర్ చెప్పింది అక్షరాలా నిజమే అని, తానొక చెత్త కెప్టెన్ అంటూ పీటర్సన్ ఒప్పుకున్నాడు. దీంతో హార్దిక్ కారణంగా గంభీర్-పీటర్సన్ మధ్య వివాదం ముదురుతోంది. అసలేం జరిగిందంటే.. ట్రేడింగ్‌లో హార్దిక్ గుజరాత్ టైటాన్స్ నుంచి ముంబై ఇండియన్స్‌కు వచ్చిన విషయం తెలిసిందే. అంతేగాక రోహిత్ శర్మ స్థానంలో ముంబై జట్టు పగ్గాలు అందుకున్నాడు. కానీ ముంబైను ప్లేఆఫ్స్‌కు చేర్చలేకపోయాడు. దీంతో హార్దిక్‌పై కొందరు అభిమానులతో పాటు కొందరు మాజీ క్రికెటర్లు విమర్శలు గుప్పించారు. అందులో కెవిన్ పీటర్సన్‌తో పాటు దక్షిణాఫ్రికా దిగ్గజ క్రికెటర్ ఏబీ డివిలియర్స్ కూడా ఉన్నాడు. అయితే హార్దిక్‌ను విమర్శిస్తున్న వాళ్లపై గంభీర్ స్పందించాడు. అంతేగాక పీటర్సన్, డివిలియర్స్ పేర్లను ప్రస్తావిస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేశాడు. "విమర్శకులు తరుచూ ఏదో ఒకటి చెబుతుంటారని, వాళ్ల పనే అది. జట్టు ప్రదర్శన ఆధారంగా కెప్టెన్సీ గురించి విశ్లేషించాలి. ఈ సీజన్‌లో ముంబై ఇండియన్స్ మెరుగైన ప్రదర్శన చేసి ఉంటే సీన్ మరోలా ఉండేది. హార్దిక్‌ను ప్రశంసించే వారు" "ముందుగా.. హార్దిక్ గుజరాత్ నుంచి ముంబై గూటికి ఈ సీజన్‌లోనే చేరుకున్నాడని గుర్తుంచుకోండి. అతని కాస్త సమయం ఇవ్వాలి. అంతేకానీ, ప్రతి రోజు, ప్రతి మ్యాచ్, ప్రతి షాట్‌ను జడ్జ్ చేయడం సరికాదు. హార్దిక్‌ను విమర్శించే ఏబీ డివిలియర్స్, కెవిన్ పీటర్సన్ కెప్టెన్సీ రికార్డు ఎలా ఉంది? వాళ్లు సారథిగా ఏం గొప్పలు సాధించారు? ఇతర కెప్టెన్ల కంటే చెత్త రికార్డు కలిగి ఉన్నారు" అని గంభీర్ అన్నాడు. దీనికి పీటర్సన్ ట్విటర్ వేదికగా రియాక్ట్ అయ్యాడు. గంభీర్ విమర్శించిన వీడియోకు పీటర్సన్ రిప్లై ఇచ్చాడు. 'గంభీర్ చెప్పిన విషయంలో తప్పు లేదు, నేను భయంకరమైన కెప్టెన్' అని పీటర్సన్ పేర్కొన్నాడు. కాగా, ఐపీఎల్-2024లో ముంబై ఇండియన్స్ ప్లేఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించిన విషయం తెలిసిందే. ఈ సీజన్‌లో నాకౌటైన తొలి జట్టుగా ముంబై నిలిచింది.

# ఫ్రీగా టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లు చూడొచ్చు!



మరో 17 రోజుల్లో టీ20 వరల్డ్ కప్ ప్రారంభం కానుంది. ఈ మహా సమరానికి అమెరికా, వెస్టిండీస్ సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా మొత్తం 20 దేశాల మధ్య ఈసారి టీ20 ప్రపంచకప్ జరగనుంది. బరిలో దిగే జట్లను నాలుగు గ్రూప్‌లుగా విభజించారు. టీమిండియా తమ గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లన్నీ అమెరికాలో ఆడనుంది. గ్రూప్-ఏలో ఇండియా, పాకిస్థాన్‌తో పాటు ఐర్లాండ్, కెనడా, యూఎస్ఏ ఉన్నాయి. భారత కాలమాన ప్రకారం రాత్రి 8 గంటలకు మన గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి. జూన్ 5న ఐర్లాండ్‌తో టీమిండియా మొదటి మ్యాచ్‌ను ఆడనుంది. స్థానికంగా ఉదయం 9.30 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభమవుతుంది. జూన్ 9న పాకిస్థాన్‌తో, జూన్ 12న ఆతిథ్య జట్టు అమెరికాతో టీమిండియా తలపడనుంది. ఈ మ్యాచ్‌లన్నీ న్యూయార్క్ వేదికగా జరగనున్నాయి. జూన్ 15న కెనడాతో భారత్ ఆఖరి లీగ్ మ్యాచ్ ఆడనుంది. ఫ్లోరిడా వేదికగా జరగనున్న ఈ మ్యాచ్ స్థానికంగా ఉదయం 10.30 గంటలకు మొదలవుతుంది. లీగ్ స్టేజ్‌లో క్వాలిఫై అయిన అనంతరం టీమిండియా సూపర్-8 దశలో అడుగుపెడుతుంది. ఇక భారత్ కోసం ఐసీసీ స్పెషల్ ఏర్పాట్లు చేసింది. టీమిండియా సెమీఫైనల్‌కు చేరితే గయానాలో మ్యాచ్ జరుగుతుందని ఐసీసీ ప్రకటించింది. సూపర్-8లో టాప్-4లో నిలిస్తే జూన్ 27న జరిగే సెమీస్‌లో భారత్ పాల్గొంటుందని చెప్పింది. జూన్ 26న ట్రినిడాడ్‌లో ఆరంభమయ్యే తొలి సెమీస్‌తో పోలిస్తే రెండో సెమీస్‌ను భారత కాలమానానికి అనుగుణంగా ఏర్పాటు చేసింది. ఈ మ్యాచ్ రాత్రి 8.30కు మొదలు కానుంది. కాగా, సెమీస్‌కు రిజర్వ్ డే లేదు. కానీ మ్యాచ్ పూర్తి చేసేందుకు నాలుగు గంటల అదనపు సమయం ఉంటుంది. అయితే క్రికెట్ అభిమానులకు డిస్నీ హాట్‌స్టార్ గుడ్‌న్యూస్ చెప్పింది. టీ20 వరల్డ్ కప్ ప్రపంచకప్‌ను మొబైల్స్‌లో ఫ్రీగా చూడొచ్చని వెల్లడించింది. ఫోన్‌లో వీక్షించడానికి ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపింది. బాలీవుడ్ ప్రముఖ నటుడు కార్తీక్ ఆర్యన్‌తో ఫ్రీ పోస్టర్‌ను హాట్ స్టార్ రిలీజ్ చేసింది. 'ఫ్రీ ఫర్ ఆల్.. హర్ మ్యాచ్ హర్ బాల్' అని క్యాప్షన్ దానికి రాసుకొచ్చింది.

# వచ్చే ఏడాదిలో ఎలా ఆడాలో ఆర్సీబీకి ఇదో గుణపాఠం



ఐపీఎల్-2024లో లీగ్ స్టేజ్ క్లైమాక్స్‌కు చేరుకుంది. మరో రెండు రోజుల్లో ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించే జట్లు తేలనున్నాయి. ఇప్పటికే కోల్‌కతా నైట్ రైడర్స్, రాజస్థాన్ రాయల్స్ తదుపరి దశకు క్వాలిఫై అయిన విషయం తెలిసిందే. మిగిలిన రెండు స్థానాల కోసం సన్‌రైజర్స్ హైదరాబాద్, చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ పోటీపడుతున్నాయి. ఎస్ఆర్‌హెచ్‌కు మెరుగైన అవకాశాలు ఉన్నాయి. ఇక ఆర్సీబీ ప్లేఆఫ్స్‌కు క్వాలిఫై కావాలంటే సీఎస్కేతో జరగనున్న మ్యాచ్‌లో తప్పక విజయం సాధించాలి. కేవలం గెలిస్తే సరిపోదు, ఛేదన అయితే 18.1 ఓవర్లలోపు, డిఫెన్స్ చేయాల్సి వస్తే 18 పరుగుల తేడాతో నెగ్గాలి. అయితే గత నెలలో పేలవ ప్రదర్శనే ఆర్సీబీ కొంపముంచిందని మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ అన్నాడు. ఈ సీజన్‌లో బెంగళూరు వరుసగా ఆరు ఓటములు చవిచూసిన విషయం తెలిసిందే. "ఆర్సీబీ చెత్తగా ఆడి వరుసగా ఆరు మ్యాచ్‌ల్లో ఓడింది. టోర్నీలో దాదాపు నెల రోజుల పాటు విజయాన్ని అందుకోలేకపోయింది. అందుకే సమీకరణాల్లో వెనుకబడ్డారు. అయితే ఆ తర్వాత సత్తాచాటి వాళ్లు సాధించిన గొప్ప పునరాగమనాన్ని మెచ్చుకోవాలి. కానీ బెంగళూరు ప్లేఆఫ్స్ అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. వచ్చే ఏడాదిలో ఎలా ఆడాలో ఆర్సీబీకి ఇదో గుణపాఠం. భారత ప్లేయర్లకు వాళ్లు అండగా నిలవాలి" " భారత ఆటగాళ్లకు మద్దతు ఇచ్చిన కేకేఆర్ ప్రస్తుతం టాప్‌లో ఉంది. రాజస్థాన్ రాయల్స్‌ది కూడా అదే తరహాలో ఉంది. ఆర్సీబీ కూడా భారత ప్లేయర్లను తీసుకురావాలి. వాళ్లకి శిక్షణ ఇచ్చి సానబెట్టాలి. వాళ్లకు అండగా నిలవాలి. ఆర్సీబీకి విదేశీ ప్లేయర్లపై మక్కువ ఎక్కువ. మాక్స్‌వెల్ వంటి స్టార్లు లేకుండా ఎలా గెలవాలో బెంగళూరు ఇప్పుడు నేర్చుకుంటుంది. అయితే భారత ప్లేయర్ల కోసం పెట్టుబడి పెడితేనే, ఆర్సీబీ కప్‌ను గెలుస్తుంది" అని మహ్మద్ కైఫ్ అన్నాడు. ఈ సీజన్‌లో అట్టర్ ఫ్లాప్ అయిన మాక్స్‌వెల్ తుదిజట్టులో నుంచి చోటు కోల్పోయాడు. మాక్సీ లేకుండానే ఆర్సీబీ విజయాలతో హోరెత్తిస్తోంది.

# పాకిస్తాన్ క్రికెట్ బోర్డుపై మాజీ చైర్మన్ రమీజ్ రజా అసంతృప్తి



టీ20 వరల్డ్ కప్ 2024కి జట్టును ప్రకటించడంపై పాకిస్తాన్ క్రికెట్ బోర్డు మాజీ చైర్మన్ రమీజ్ రజా అసంతృప్తి వ్యక్తం చేశారు. కాగా.. మెగా టోర్నీకి సమయం తక్కువగా ఉంది. ఈ క్రమంలో.. పాకిస్తాన్ జట్టును ఇంకా ప్రకటించకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా.. మంగళవారం బంగ్లాదేశ్ కూడా తన జట్టును ప్రకటించిందని తెలిపారు. కాగా.. పాకిస్తాన్ జట్టు ఐర్లాండ్‌లో పర్యటిస్తుంది.కాగా.. అనంతరం మే 22న నాలుగు మ్యాచ్‌ల టీ20 ఇంటర్నేషనల్ సిరీస్ ఆడేందుకు ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ క్రమంలో.. రమీజ్ రజా ఇంకా జట్టును ప్రకటించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆటగాళ్లంతా విచారణలో ఉన్నారని తెలిపారు. రమీజ్ రజా తన యూట్యూబ్ ఛానెల్‌లో పీసీబీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. టీ20 ప్రపంచకప్‌కు జట్టును ఇంకా ప్రకటించని ఏకైక జట్టు పాకిస్తాన్ మాత్రమేనని అని పేర్కొన్నారు. 20 జట్లలో 19 జట్లు తమ జట్టులను ప్రకటించాయని.. పాకిస్తాన్ ఎందుకు ప్రకటించలేదో అర్థం కావడం లేదన్నారు.అయితే.. పాకిస్తాన్ జట్టులో కొందరు బౌలర్లు ఒత్తిడిలో ఉన్నట్లు తెలుస్తోందని రమీజ్ రజా అన్నారు. హసన్ అలీ ప్రదర్శన పేలవంగా ఉంది.. మహ్మద్ అమీర్ ప్రదర్శన కూడా బ్యాడ్ గా ఉంది. షాహిద్ అఫ్రిది బౌలింగ్ లో ఎలా రాణిస్తాడనేది సందేహంగా ఉందని.. పీసీబీ త్వరగా ప్రపంచకప్ జట్టును ప్రకటించాలని రమీజ్ రజా కోరారు. మరోవైపు.. ఐర్లాండ్‌పై బాబర్ అజామ్ స్ట్రైక్ రేట్ అద్భుతంగా ఉందని, ఈ ఇన్నింగ్స్‌లో బాగా ఆడినట్లు రమీజ్ చెప్పుకొచ్చాడు. కాగా.. సామ్ అయూబ్ అనుకున్నంత స్థాయిలో రాణించలేదని.. జట్టుకు శుభారంభం ఇవ్వడంలో విఫలమయ్యాడని తెలిపారు.

# త్వరలో ఫ్లిప్‌కార్ట్ బిగ్ సేవింగ్ డేస్ సేల్.. ఏ రోజు నుంచి అంటే..?




ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్ ఫ్లిప్‌కార్ట్ బిగ్ సేవింగ్ డేస్ సేల్ తేదీలను ప్రకటించింది. మే 3 నుంచి 9 వరకు ఈ సేల్ కొనసాగనుంది. సేల్‌లో భాగంగా స్మార్ట్‌ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు తదితర ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు, గృహోపకరణాలపై భారీ డిస్కౌంట్‌లు లభించనున్నాయి. ఫ్లిప్‌కార్ట్ ప్లస్ మెంబర్‌షిప్ యూజర్లు ఒక రోజు ముందుగానే అంటే మే 2 నుంచే ఈ సేల్‌లో పాల్గొనవచ్చని ప్రకటించింది.అదేవిధంగా బిగ్ సేవింగ్ డేస్ సేల్‌లో భాగంగా ఎస్‌బీఐ కార్డు ద్వారా చేసే కొనుగోళ్లపై 10 శాతం ఇన్‌స్టంట్ డిస్కౌంట్ అందించనున్నట్లు ఫ్లిప్‌కార్ట్ తన వెబ్‌సైట్‌లో పేర్కొంది. ఫ్లిప్‌కార్ట్ పే లేటర్ ఆప్షన్ ద్వారా లక్ష రూపాయల వరకు కొనుగోలు చేయొచ్చని, వీటిపై నో కాస్ట్ ఈఎంఐ సదుపాయం ఉంటుందని ప్రకటించింది.అంతేగాక ఫ్లిప్‌కార్ట్ యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డులపై 5 శాతం క్యాష్‌బ్యాక్ అందించనున్నట్లు తెలిపింది. యూపీఐ లావాదేవీలపై కూడా తగ్గింపు ఇవ్వనున్నట్లు వెల్లడించింది. అయితే కంపెనీ ఆఫర్లను వివరంగా రివీల్ చేయలేదు. కొత్తగా మార్కెట్‌లోకి వచ్చిన స్మార్ట్‌ఫోన్లపై భారీ ఎత్తున డిస్కౌంట్లు అందిచనున్నట్లు సమాచారం.

# గూగుల్‌తో 20 ఏళ్ల బంధం..

## ఎమోషనల్ పోస్ట్ చేసిన సుందర్ పిచాయ్




ప్రముఖ సెర్చింజన్ గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ సంస్థలో చేరి 20 ఏళ్లు పూర్తైంది. ఈ సందర్భంగా గూగుల్‌తో తనకున్న బంధంపై ఓ ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. 2004లో సంస్థలో ప్రొడక్ట్ మేనేజర్‌గా చేరినప్పటి నుంచి నేటి వరకూ గూగుల్‌లో తన ప్రస్థానాన్ని గుర్తు చేసుకుంటూ ఇన్‌స్టాలో పోస్టు షేర్ చేసుకున్నారు. ఉద్యోగంలో చేరిన తొలినాళ్ల నుంచి నేటి వరకు సంస్థలో ఎన్నో మార్పులు జరిగినట్లు చెప్పుకొచ్చారు. '2004 ఏప్రిల్ 26న గూగుల్‌లో నా తొలి రోజు ప్రారంభమైంది. ప్రొడక్ట్ మేనేజర్‌గా నా ప్రయాణాన్ని ప్రారంభించాను. అప్పటి నుండి ఇప్పటి వరకూ సంస్థలో చాలా మార్పులు జరిగాయి. సాంకేతికత, మా ఉత్పత్తులను ఉపయోగించే ప్రజల సంఖ్య.. ఇలా ఎన్నో మార్పులు చోటు చేసుకున్నాయి. నా జుట్టు కూడా. కానీ, ఈ గొప్ప సంస్థలో పని చేస్తుంటే నాకు కలిగే ఉత్సాహం మాత్రం మారలేదు. 20 ఏళ్లు గడిచిపోయాయి. ఇందులో భాగమైనందుకు ఇప్పటికీ నన్ను నేను అదృష్టవంతుడిగా భావిస్తున్నాను' అని సుందర్ పిచాయ్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. 20 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సంస్థ నుంచి తనకు అందిన తీపి గుర్తులను షేర్ చేసుకున్నారు. ప్రస్తుతం ఈ పోస్ట్ తెగ వైరల్ అవుతోంది.ఓ సాధారణ మధ్య తరగతి కుటుంబం నుంచి వచ్చిన సుందర్ పిచాయ్.. 2004లో గూగుల్‌లోకి అడుగుపెట్టారు. ఓ సాధారణ ఉద్యోగిగా గూగుల్‌లోకి అడుగుపెట్టిన ఆయన సంస్థ అభివృద్ధికి నిరంతరం కృషి చేశారు. అంచెలంచలుగా ఎదుగుతూ.. సీఈవో పదవికి చేపట్టారు. గూగుల్ క్రోమ్, ఆండ్రాయిడ్, గూగుల్ డ్రైవ్ వంటి గొప్ప గొప్ప ఆవిష్కరణలన్నీ ఆయన ఆలోచనల నుంచి పుట్టకొచ్చినవే. ఆ కష్టానికి ప్రతిఫలంగా 2015లో ఆయనకు సీఈవో పదవి దక్కింది.

# టెలిగ్రామ్ డౌన్..! సోషల్ మీడియాలో వెల్లువెత్తిన మీమ్స్..!



ప్రముఖ సోషల్ మీడియా మెసేజింగ్ ప్లాట్‌ఫారమ్ టెలిగ్రామ్ సేవలు నిలిచిపోయాయి. మెసేజ్‌లను పంపడం, డౌన్‌లోడ్, లాగిన్ యూజర్లు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. 6700 మందికిపై టెలిగ్రామ్ పని చేయడం లేదని ఫిర్యాదులు చేసినట్లుగా డౌన్‌డిటెక్టర్ వైబ్‌సైట్ తెలిపింది. ఇందులో 30శాతం యాప్ సంబంధించిన సమస్యలు ఎదురయ్యాయని పేర్కొన్నారు. ఢిల్లీ, ముంబయి, కోల్‌కతా, చెన్నై, లక్నో, పాట్నా, జైపూర్, అహ్మదాబాద్, బెంగళూరు తదితర ప్రాంతాలకు చెందిన వ్యక్తులు ఫిర్యాదు చేశారు.ఆన్‌లైన్‌లోకి వెళ్లిన తర్వాత కనెక్ట్ చేయడంలో సమస్యలు ఎదుర్కొన్నట్లు పేర్కొన్నారు. చాలా మంది యాప్‌ని అన్ ఇన్‌స్టాల్ చేసి.. రీ ఇన్‌స్టాల్ చేసినట్లు ఓ నివేదిక పేర్కొంది. భారత్‌తో పాటు ఆసియా, ఐరోపాలోని పలుచోట్ల సైతం టెలిగ్రామ్ సేవలు ప్రభావితమైనట్లుగా నివేదిక పేర్కొంది. ఇప్పటి వరకు దీనిపై టెలిగ్రామ్ స్పందించలేదు. టెలిగ్రామ్ డౌన్ కావడంతో ఎక్స్ (ట్విట్టర్)లో మీమ్స్ వెల్లువెత్తాయి.

# ఫారెక్స్ రిజర్వులు డౌన్..

## వరుసగా రెండోవారం 2 బిలియన్ డాలర్లు తగ్గిన నిల్వలు




ముంబై, ఏప్రిల్ 26: విదేశీ మారకం నిల్వలు మరింత పడిపోయాయి. వరుసగా రెండోవారం ఈ నెల 19తో ముగిసిన వారాంతానికిగాను ఫారెక్స్ రిజర్వులు 2.282 బిలియన్ డాలర్లు కరిగిపోయి 640.334 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. ఈ విషయాన్ని రిజర్వు బ్యాంక్ తన వారాంతపు సమీక్షలో వెల్లడించింది. అంతక్రితం వారంలోనూ రిజర్వులు 5.401 బిలియన్ డాలర్లు తరిగిపోయిన విషయం తెలిసిందే. ఈ నెల 5తో ముగిసిన వారంలో రిజర్వులు రికార్డు స్థాయి 648.562 బిలియన్ డాలర్లకు చేరుకున్న విషయం తెలిసిందే.

అంతకుముందు సెప్టెంబర్ 2021లో రికార్డు స్థాయి 642.453 బిలియన్ డాలర్లకు చేరుకున్న విదేశీ మారకం నిల్వలు మళ్లీ నాలుగేండ్ల తర్వాత ఈ గరిష్ఠ స్థాయిని అధిగమించాయి.

మరోవైపు, పసిడి రిజర్వులు 1.01 బిలియన్ డాలర్లు ఎగబాకి 56.808 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. కానీ, ప్రత్యేక డ్రాయింగ్ రైట్స్(ఎస్‌డీఆర్) 43 మిలియన్ డాలర్లు తగ్గి 18.034 బిలియన్ డాలర్లకు, అలాగే ఐఎంఎఫ్ వద్ద నిల్వలు కూడా 2 మిలియన్ డాలర్లు తగ్గి 4.631 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి.

# కల్కి మ్యూజిక్ డైరెక్టర్‌కు బర్త్‌డే విషెస్





టాలీవుడ్ మూవీ లవర్స్ ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్న పాన్ ఇండియా సినిమాల్లో ఒకటి గ్లోబల్ స్టార్ హీరో ప్రభాస్ తో తెరకెక్కిస్తున్న చిత్రం కల్కి 2898 ఏడీ . సైన్స్ ఫిక్షన్ జోనర్‌లో వస్తోన్న ఈ చిత్రాన్ని టాప్ బ్యానర్ వైజయంతీ మూవీస్ తెరకెక్కిస్తోంది. మహానటి ఫేం నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ నుంచి మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన టైటిల్, గ్లింప్స్ వీడియో, టీజర్ మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ.. టాక్ ఆఫ్ ది గ్లోబల్ ఇండస్ట్రీగా మారాయి. ఈ చిత్రానికి సంతోష్ నారాయణన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడని తెలిసిందే. ఇవాళ పుట్టినరోజు జరుపుకుంటున్న సంతోష్ నారాయణన్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు మేకర్స్. మా సంగీత తాంత్రికుడు సంతోష్ నారాయణన్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు. అతి త్వరలో ఆయన సంగీత ప్రపంచాన్ని ఆస్వాదించే వరకు వేచి ఉండలేకపోతున్నాం.. అంటూ ట్వీట్ చేశారు మేకర్స్. కల్కి 2898 ఏడీ చిత్రాన్ని జూన్ 27న విడుదల చేస్తున్నారని తెలిసిందే. ఈ మూవీలో బాలీవుడ్ లెజెండరీ యాక్టర్ అమితాబ్ బచ్చన్ కీలక పాత్రలో నటిస్తుండగా.. బీటౌన్ భామలు దీపికా పదుకొనే, దిశా పటానీ ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. కమల్ హాసన్, రాజేంద్రప్రసాద్, పశుపతి ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన కల్కి 2898 ఏడీ రైడర్స్ కాస్ట్యూమ్స్ మేకింగ్, అసెంబ్లింగ్ వీడియో నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. నాగ్ అశ్విన్ అండ్ ప్రభాస్ టీం రీసెంట్‌గా ఇటలీలోని సర్దినియా ఐలాండ్‌లో ప్రభాస్, దిశాపటానీపై వచ్చే సూపర్ స్టైలిష్ పాటను చిత్రీకరించారని తెలిసిందే.

# తారక్ పుట్టిన రోజు కానుక 20న దేవర ఫస్ట్ సింగిల్ లాంచ్




టాలీవుడ్ నుంచి వస్తున్న మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్‌లలో 'దేవర'ఒకటి. స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ కథానాయకుడిగా వస్తున్న ఈ చిత్రంలో జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నాడు. బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటిస్తున్నాడు. ఇక ఈ సినిమా రెండు భాగాలుగా రానున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. తొలిభాగం 2024 అక్టోబర్ 10న విడుదల కానుంది. ఇప్పటికే మూవీ నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకు న్నాయి. అయితే మే 20న తారక్ పుట్టినరోజు సందర్భంగా మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ లాంఛ్ చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా దీనికి సంబంధించి అప్‌డేట్ ఇచ్చింది టీ సిరీస్ సౌత్.ఎన్టీఆర్ పుట్టిన రోజున దేవర సినిమా నుంచి మొదటి పాట వస్తుందని అభిమానులు అంతా ఫిక్స్ అయిన విషయం తెలిసిందే. అయితే హోప్స్‌కి మరింత మసాలా యాడ్ చేస్తూ.. తాజాగా సాలిడ్ పోస్ట్ పెట్టింది టీ సిరీస్ సౌత్. ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్‌ను త్వరలోనే అనౌన్స్ చేయనున్నట్లు తెలిపింది. ఈ సందర్భంగా వస్తున్న అంటూ దేవర డైలాగ్‌ను పోస్ట్ చేసింది. దీంతో తారక్ బర్త్ డే రోజు ఫస్ట్ సింగిల్ రానున్నట్లు తెలుస్తుంది. ప్రకాష్‌రాజ్, శ్రీకాంత్, టామ్స్ ÷న్ చాకో, నరైన్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రాన్ని నందమూరి కల్యాణ్‌రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ కె నిర్మిస్తున్నారు.

# గేమ్ ఛేంజర్ షూట్ పూర్తి చేసే పనిలో రామ్‌చరణ్




చాలా రోజులుగా సెట్స్‌పై ఉన్న చిత్రం 'గేమ్ ఛేంజర్'. సినీ ప్రేమికులు... అభిమానులు ఎప్పట్నుంచో ఎదురు చూస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతుండడం.... అందులోనూ శంకర్ దర్శకత్వం వహిస్తున్న సినిమా అంటే... అందులో భారీ హంగులు ఖాయం. వాటిని పక్కాగా తెరపైకి తీసుకు రావడంలో ఏమాత్రం రాజీపడరు శంకర్. అందుకే ఈ సినిమా చిత్రీకరణ ఆలస్యమవుతూ వచ్చింది. కొంతకాలంగా ఈ సినిమాపై ప్రత్యేకంగా దృష్టి సారించారు రామ్‌చరణ్. శరవేగంగా చిత్రీకరణ సాగుతోంది. తుదిదశకు చేరుకున్న ఈ సినిమా చిత్రీకరణ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది. ఇటీవలే రామోజీ ఫిల్మ్‌సిటీలో కొన్ని కీలక సన్నివేశాల్ని తెరకెక్కించారు. ప్రస్తుతం నగరంలోని కొన్ని ప్రాంతాల్లో రామ్‌చరణ్‌తోపాటు, ఇతర తారాగణంపై సన్నివేశాల్ని తీర్చిదిద్దుతున్నారు. ఇందులో రామ్‌చరణ్ సరసన కియారా అద్వాణీ కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. ఈ నెలలోనే ఈ సినిమా చిత్రీకరణని పూర్తి చేసి, వచ్చే నెల నుంచి కొత్త సినిమా చిత్రీకరణ కోసం రంగంలోకి దిగనున్నారు రామ్‌చరణ్. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపొందనున్న ఆ సినిమా ఇప్పటికే లాంఛనంగా ప్రారంభమైన సంగతి తెలిసిందే. 'గేమ్‌ఛేంజర్' పూర్తయిన వెంటనే, కొత్త సినిమాకి తగ్గట్టుగా లుక్ మార్చుకుని, ఆ వెంటనే సెట్‌లోకి అడుగు పెట్టనున్నారు.

# డబుల్ ఇస్మార్ట్ టీజర్ విడుదల



రామ్ పోతినేని, పూరి జగన్నాథ్ కాంబినేషన్ లో 2019లో 'ఇస్మార్ట్ శంకర్' సినిమా పెద్ద విజయం సాధించింది. అటు రామ్ కీ, ఇటు పూరి జగన్ కి ఆ సినిమా ఒక పెద్ద బ్రేక్ ఇవ్వటమే కాకుండా, ఎన్నాళ్ళ నుండో విజయం కోసం ఎదురు చూస్తున్న పూరి జగన్ ఆ సినిమాతో మళ్ళీ ఫార్మ్ లోకి వచ్చారు. ఆ సినిమాలో రామ్ తెలంగాణ యాస మాట్లాడి ఒక మాస్ పాత్రలో ప్రేక్షకులని ఎంతగానే ఆకట్టుకున్నారు. పూరి జగన్ ఆ సినిమాలో రామ్ కి ఎంత హైప్ ఇవ్వాలో అంత ఇచ్చి, రామ్ కెరీర్ లో 'ఇస్మార్ట్ శంకర్' ఒక మరపురాని చిత్రంగా మలిచారు. మళ్ళీ ఈ ఇద్దరి కాంబినేషన్ లో ఇప్పుడు ఆ సినిమాకి సీక్వెల్ గా 'డబుల్ ఇస్మార్ట్' అని సినిమా చేస్తున్నారు. ఈ సినిమా ఇప్పుడు చిత్రీకరణ దశలో వుంది, రామ్ పోతినేని పుట్టినరోజు సందర్భంగా ఆ సినిమా నుండి ఒక టీజర్ ను విడుదల చేశారు. రామ్ కి ఈ 'డబుల్ ఇస్మార్ట్' మళ్ళీ ఒక మంచి బ్రేక్ ఇస్తుందని అనుకుంటున్నారు. ఎందుకంటే 'ఇస్మార్ట్ శంకర్' తరువాత రామ్ సినిమాలు అంతగా బాక్స్ ఆఫీస్ దగ్గర నడవలేదు. ఇప్పుడు ఈ 'డబుల్ ఇస్మార్ట్' పైనే ఆశలు పెట్టుకున్నారు. ఇంకో పక్క దర్శకుడు పూరి జగన్నాథ్ కూడా ఈ సినిమాతో మళ్ళీ విజయం సాధించాలని చూస్తున్నారు. అందుకనే ఈ సినిమాపై దృష్టి పెట్టి ఎలా అయినా మళ్ళీ ఫార్మ్ లోకి రావాలని ప్రయత్నం చేస్తున్నారు. ఈరోజు ఈ సినిమానుండి విడుదలైన టీజర్ ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో ట్రెండింగ్ అవుతోంది. ఒక్క తెలుగులోనే కాకుండా తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో కూడా ఈ టీజర్ విడుదలైంది. బాలీవుడ్ కి చెందిన సంజయ్ దత్ ఇందులో ప్రతినాయకుడిగా నటిస్తుండగా, కావ్య థాపర్ కథానాయికగా నటిస్తోంది.

# మమ్ముట్టి సినిమాలో నయనతార



అద్భుతమైన నటన.. ఆకర్షించే అందంతో సినీప్రియుల్ని మెప్పిస్తుంది అందాల తార నయనతార. ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్న ఈమె.. ఇప్పుడు మరో కొత్త ప్రాజెక్టుకు పచ్చజెండా ఊపినట్లు తెలుస్తుంది. మలయాళ అగ్రకథానాయకుడు మమ్ముట్టి ప్రధాన పాత్రలో నటిస్తున్న ఓ చిత్రంలో నయనతార కథానాయికగా ఎంపికైనట్లు సమాచారం. 'ప్రముఖ దర్శకుడు గౌతమ్ మేనన్.. మమ్ముట్టితో కలిసి ఓ చిత్రాన్ని రూపొందించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇందులో ఆయనతో జోడీ కట్టడానికి నయన్‌తో చర్చలు జరుపుతోంది చిత్రబృందం. త్వరలో దీనికి సంబంధించిన వివరాల్ని అధికారికంగా ప్రకటించనున్నార'ని సన్నిహిత వర్గాలు తెలిపాయి. మమ్ముట్టి, నయన్ కాంబినేషన్‌లో వచ్చిన 'పుతియా నియమమ్' మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు మరోసారి వీరిద్దరి కలయికలో రాబోతున్న ఈ సినిమా ప్రేక్షకులను ఎలా మెప్పించనుందో చూడాలి. ప్రస్తుతం 'డియర్ స్టూడెంట్స్' చిత్రీకరణలో ఉంది నయన్.

# నాని సరిపోదా శనివారం మూవీ



వారంలో ఒక్క రోజు మాత్రమే తనలోని కోపాన్ని చూపించే సూర్య అనే యువకుడిగా తెరపై సందడి చేయనున్నాడు... నాని. కోపానికి ఆ ఒక్క రోజే ఎందుకో తెలియాలంటే మాత్రం 'సరిపోదా శనివారం' చూడాల్సిందే. నాని కథానాయ కుడిగా... వివేక్ ఆత్రేయ దర్శక త్వంలో తెరకెక్కుతున్న చిత్రమిది. ప్రియాంక మోహన్ కథానా యిక. డి.వి.వి. దానయ్య, కల్యాణ్ దాసరి నిర్మిస్తు న్నారు. ప్రస్తుతం ఈ సినిమా పతాక సన్నివేశాల్ని హైదరాబాద్‌లో తెరకెక్కిస్తున్నారు. ప్రత్యేకంగా తీర్చిదిద్దిన భారీ సెట్‌లో నాని, ఇతర తారాగణంపై పోరాట ఘట్టాల్ని చిత్రీకరిస్తున్నట్టు సినీ వర్గాలు తెలిపాయి. 'నాని మునుపెన్నడూ చేయని సూర్య అనే ఓ శక్తిమంతమైన పాత్రలో నటిస్తున్నారు. తెలుగుతోపాటు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఆగస్టు 29న చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామ'ని ఓ ప్రకటనలో స్పష్టం చేశాయి. ఎస్.జె.సూర్య, సాయికుమార్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: జేక్స్ బిజోయ్, కూర్పు: కార్తీక శ్రీనివాస్, పోరాటాలు: రామ్ లక్ష్మణ్.

# దోక్షిణ మూవీ ట్రైలర్ చూసి భయపడ్డా: సానా




ఓషో తులసిరామ్ తెరకెక్కించిన 'దక్షిణ' మూవీ ట్రైలర్ చూసి భయపడ్డానని అన్నారు యంగ్ డైరెక్టర్ బుచ్చిబాబు సానా. 'మంత్ర, మంగళ' సినిమాలతో తెలుగు చలన చిత్ర రంగంలో లేడీ ఓరియెంటెడ్ మూవీస్‌కి ఒక ట్రెండ్ క్రియేట్ చేసిన డైరెక్టర్ ఓషో తులసిరామ్. ఈ మధ్య కాస్త గ్యాప్ తీసుకున్న ఆయన మళ్లీ 'దక్షిణ' మూవీతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. కల్ట్ కాన్సెప్ట్స్ మూవీ బ్యానర్ నిర్మాణంలో అశోక్ షిండే నిర్మించిన ఈ సినిమాలో 'కబాలి' ఫేమ్ సాయి ధన్షిక హీరోయిన్ కాగా.. 'మహాభారత్ మర్డర్స్' ఫేమ్ రిషవ్ బసు మరొక ముఖ్య పాత్రలో నటించారు. తాజాగా ఈ చిత్ర ట్రైలర్‌ని దర్శకుడు బుచ్చిబాబు సానా చేతుల మీదుగా మేకర్స్ విడుదల చేశారు. టీజర్ విడుదల అనంతరం బుచ్చిబాబు మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో నన్ను బయపెట్టిన ట్రైలర్ ఇదే. మళ్లీ తులసి రామ్‌గారు టాలీవుడ్‌కి మరో ట్రెండ్ సెట్టర్ సైకో థ్రిల్లర్‌ని 'దక్షిణ' సినిమాతో ఇవ్వబోతున్నారు.

ట్రైలర్ చాలా బాగుంది. ఈ సినిమా పెద్ద హిట్టవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. అనంతరం నిర్మాత అశోక్ షిండే మాట్లాడుతూ.. బుచ్చిబాబుకు ధన్యవాదాలు తెలిపారు. 'దక్షిణ' సినిమా సీట్ ఎడ్జ్ థ్రిల్లర్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది, నెక్స్ట్ ఏం జరుగుతుంది? అనే సస్పెన్స్ ప్రేక్షకుల్లో కలిగించేలా ఉండే ఈ సినిమాను త్వరలోనే థియేటర్లలోకి తీసుకువస్తాం. ఈ సినిమా విడుదల ఎప్పుడనేది అతి త్వరలోనే ప్రకటిస్తామని నిర్మాత అశోక్ షిండే (ఒబరనీ ఞారతినిటు) చెప్పుకొచ్చారు. చిత్ర గ్లింప్స్‌కు, అలాగే ఇప్పుడు విడుదలైన ట్రైలర్‌కు మంచి స్పందన వస్తున్నందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

# ఫ్రీజింగ్ ఎగ్స్‌పై తప్పుడు వార్తలు

## అసమనం వ్యక్తం చేసిన నటి మెహరీన్



తన వ్యాఖ్యలను కొందరు తప్పుగా అర్థం చేసుకున్నారని నటి మెహరీన్ పిర్జాదా మండిపడ్డారు. సోషల్ మీడియా వేదికగా వారు బహిరంగ క్షమాపణలు చెప్పాలని కోరారు. ఇటీవల ఆమె 'ఎగ్ ఫ్రీజింగ్' గురించి వివరిస్తూ ఓ పోస్ట్ పెట్టారు. దానిపై కొన్ని మీడియా సంస్థలు తప్పుడు వార్తలు రాశాయి. తాజాగా ఈ విషయంపై స్పందించిన మెహరీన్.. అసహనం వ్యక్తం చేశారు. 'కొన్ని మీడియా సంస్థల్లో పనిచేసే వారు వారి వృత్తిని గౌరవించాల్సిన అవసరం ఉంది. అర్థం చేసుకుని వార్తలను ప్రచురించండి. తప్పుడు సమాచారాన్ని ప్రజలకు అందించడం అనైతికమే కాదు.. చట్ట విరుద్ధం. ఇటీవల నేను పెట్టిన 'ఫ్రీజింగ్ ఎగ్స్' పోస్ట్‌పై కొందరు రకరకాల వార్తలు రాశారు.

నేను ధైర్యం చేసి ఈ విషయం గురించి మాట్లాడాను. ఫ్రీజింగ్ ఎగ్స్ కోసం అమ్మాయిలు గర్భవతులు కావాల్సిన అవసరం లేదు. బాధ్యతయుతమైన సెలబ్రిటీగా కొందరికి దీని గురించి అవగాహన కల్పించడం కోసం పోస్ట్ పెట్టాను. పిల్లలు అప్పుడే వద్దని భావించే తల్లి దండ్రులకు ఎగ్ ఫ్రీజింగ్ పద్ధతి ఉపయోగపడుతుంది. దీని గురించి తెలియకుండా మీ స్వార్థం కోసం తప్పుడు కథనాలు రాశారు. నేను ప్రెగ్నెంట్ అని ప్రచారం చేశారు.

**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com